Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

ఆదివారం, జూన్ 29, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## ప్రధాని మోడీకి ‘ ధర్మచక్రవర్తి’ బిరుదు

విజ్ఞాన్‌భవన్‌లో జరిగిన సభ నేపథ్యంలోనే జైన అత్యున్నత మండలి ప్రధాని మోడీకి ధర్మ చక్రవర్తి పురస్కారం అందించారు. ధర్మనిబద్ధతత పాటించే పాలకులకు , ధర్మ పరిరక్షణ సంకల్పం కల్గిన వారికి ఈ బిరుదు ప్రసాదించడం జరుగుతుంది. ఈ విశిష్ట పురస్కారానికి తాను అర్హుడినని తాను భావించడం లేదని, అయితే సాధువులు బహుకరించే వాటిని దివ్య ప్రసాదంగా స్వీకరించడం భారతీయ సంస్కృతి, ఈ క్రమంలోనే ఈ గౌరవాన్ని తాను ప్రసాదంగా తీసుకుంటున్నానని తెలిపారు. జైన సాధు మహారాజు జయంతి ఉత్సవాలను కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వశాఖ, భగవాన్ మహావీర్ అహింసా భారతి ట్రస్టు సంయుక్తంగా నిర్వహించాయి.



# భారత్‌కే ఫ్యూచర్: సీఎం రేవంత్

ప్రపంచమంతా మెచ్చేలా భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మిస్తాం

గచ్చిబౌలిలో పీజేఆర్ ఫ్లైఓవర్ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్‌రెడ్డి

ప్రపంచశ్రేణి నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దేందుకు పనిచేస్తున్నాం

ఇందుకోసం 100 ఏళ్ల అభివృద్ధికి ప్రణాళిక రచిస్తున్నాం

రాష్ట్ర సమ్మిళిత అభివృద్ధికి కోర్ అర్బన్, సెమీ అర్బన్, రూరల్‌గా విభజన

కాంగ్రెస్ వేసిన బీజంతోనే హైటెక్ సిటీ ఏర్పాటు : సీఎం రేవంత్‌రెడ్డి



చందానగర్: హైదరాబాద్‌ను ప్రపంచశ్రేణి నగరంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో పనిచేస్తున్నామని.. ప్రపంచమంతా మెచ్చేలా ‘భారత్ ఫ్యూచర్ సిటీ’ని నిర్మించనున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. అలాగే తెలంగాణను కోర్ అర్బన్, సెమీ అర్బన్, రూరల్‌గా.. మూడు ప్రాంతాలుగా విభజించి ప్రణాళికాబద్ధమైన అభివృద్ధితో ముందుకు వెళ్తామని చెప్పారు. రాష్ట్ర సమ్మిళిత, సమగ్రాభివృద్ధి కోసం రూపొందిస్తున్న తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్‌ను డిసెంబర్ 9లోగా విడుదల చేస్తామని వెల్లడించారు. గచ్చిబౌలిలో కొండాపూర్ నుంచి ఔటర్ రింగురోడ్డు వరకు రూ. 182.72 కోట్ల వ్యయంతో, ఆరు లేన్లతో నిర్మించిన దివంగత పి. జనార్ధన్‌రెడ్డి ఫ్లైఓవర్‌ను సీఎం రేవంత్‌రెడ్డి శనివారం సాయంత్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓఆర్ఆర్ లోపలి భాగంలో కోర్ అర్బన్‌గా, ఓఆర్ఆర్ అవతలి నుంచి రీజనల్ రింగ్‌రోడ్డు వరకు సెమీ-అర్బన్‌గా, రీజనల్ రింగ్‌రోడ్డు అవతలి భాగాన్ని గ్రామీణ ప్రాంతంగా విభజించి

(మిగతా 2వ పేజీలో)



# విద్యుత్ ప్రాజెక్టుల్లో వేగం పెంచండి

నిర్ణీత వ్యవధిలో పనులు పూర్తి చేయాలి

ప్రాజెక్టుల పర్యవేక్షణకు డ్యాష్ బోర్డు

సింగరేణిపై సమీక్షలో ఉప ముఖ్యమంత్రి భట్టి

హైదరాబాద్: సింగరేణి సంస్థ చేపట్టనున్న 800 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్లు, 500 మెగావాట్ల పవన విద్యుత్తు ప్లాంట్, 500 మెగావాట్ల పంప్డ్ స్టోరేజీ పవర్ ప్లాంట్ ఏర్పాటు పనులు మరింత వేగవంతం చేయాలని అధికారులను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశించారు. కాల పరిమితి విధించుకొని సత్వరమే ప్రాజెక్టులను చేపట్టాలని సూచించారు. శనివారం మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో సింగరేణి సంస్థ చేపట్టనున్న పునరుత్పాదక విద్యుత్తు ప్లాంట్లపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. సింగరేణి సంస్థ లోయర్ మానేరు రిజర్వాయర్‌పై నిర్మించనున్న 300 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్, మల్లన్నసాగర్‌పై నిర్మించతలపెట్టిన 500 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్లకు ఇరిగేషన్ శాఖ అనుమతుల కోసం లేఖలు రాయాలని ఆదేశించారు. సింగరేణి సంస్థ ఐదు జిల్లాలలో ఏర్పాటు చేయనున్న 500 మెగావాట్ల పవన విద్యుత్తు ప్లాంట్లకు సంబంధించిన డీపీఆర్‌లను వచ్చే నెలాఖరు నాటికి పూర్తి చేయాలని సూచించారు. రామగుండం%-%1 ఏరియాలో మేడిపల్లి ఓపెన్ కాస్ట్ గని నీటిసంపు ఆధారంగా నిర్మించ తలపెట్టిన 500 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్ నిర్మాణం పనులు తక్షణమే చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా రాజస్తాన్ విద్యుత్ ఉత్పాదన్ నిగం లిమిటెడ్‌తో కుదుర్చుకున్న ఒప్పందం మేరకు 1,500 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్‌ను ఆ రాష్ట్రంలోని సోలార్ వ్యాలీలో త్వరితగతిన ఏర్పాటు చేయాలని కోరారు. ఈ ఒప్పందంలో భాగంగా ఏర్పాటుచేసే 800 మెగావాట్ల థర్మల్ పవర్ ప్రాజెక్టుపైనా కూలంకశంగా

(మిగతా 2వ పేజీలో)



## క్రమశిక్షణ కమిటీకి ఆరు పేజీల లేఖ ఇచ్చిన కొండా మురళి

**మంత్రి పొంగులేటి తమపై కక్షగట్టారని లేఖలో ప్రస్తావన!**

**మంత్రి సీతక్కతో విభేదాలు కడియం శ్రీహరి సృష్టిస్తున్నవే**

**మా నియోజకవర్గంలో రాజేందర్‌రెడ్డి జోక్యం**

హైదరాబాద్: వరంగల్ జిల్లా కాంగ్రెస్ నాయకుడు, మంత్రి కొండా సురేఖ భర్త కొండా మురళి పార్టీ క్రమశిక్షణ కమిటీకి ఇచ్చినట్టు ప్రచారం జరుగుతున్న లేఖ ఆ పార్టీలో కలకలం రేపుతోంది. మురళి శనివారం భారీ అనుచరగణంతో ర్యాలీగా గాంధీభవన్‌కు వచ్చి, నేరుగా పీసీసీ క్రమశిక్షణ కమిటీతో సమావేశమ య్యారు. కమిటీ చైర్మన్ మల్లురవి, సభ్యులు శ్యాంమోహన్, జి.వి.రామకృష్ణ, కమలాకర్‌రావులతో గంటన్నరకు పైగా ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న పరిణామాలపై ఆయన ఆరు పేజీల లేఖను క్రమశిక్షణ కమిటీకి అందించి, తమపై వచ్చిన ఆరోపణలపై వివరణ ఇచ్చినట్లు తెలిసింది. ఆ లేఖలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి.. సీఎం సన్నిహితుడు వేం నరేందర్‌రెడ్డి గురించి పేర్కొన్న అంశాలు ఇప్పుడు సంచలనంగా మారాయి.

**పొంగులేటి మాపై కక్షగట్టారు!**

కొండా మురళి క్రమశిక్షణ కమిటీ భేటీకి వెళ్లడానికి ముందే ప్రచారంలోనికి వచ్చిన ఆ లేఖలో తొలుత మంత్రి పొంగులేటి గురించి ప్రస్తావించినట్లు సమాచారం. 2007లో జరిగిన నియోజకవర్గాల పునర్విభజన సమయంలో దళితులు, గిరిజనులకు ఎక్కువ సీట్లు వచ్చేలా తాను పనిచేశానని, అందుకే జిల్లాలోని రెండు పార్లమెంటు స్థానాలు రిజర్వుడ్ కేటగిరీకి

(మిగతా 2వ పేజీలో)

## ఆఖరి వ్యక్తికి సైతం సంక్షేమ పథకాలు

అదే మా సంకల్పం: ప్రధాని నరేంద్ర మోదీ

విద్యానంద్‌జీ మహారాజ్ శత జయంతి వేడుకలు ప్రారంభం

మోదీకి ‘ధర్మ చక్రవర్తి’ బిరుదు ప్రదానం చేసిన నిర్వాహకులు



న్యూఢిల్లీ: ప్రపంచంలోనే అత్యంత ప్రాచీన నాగరికత, సజీవ సంస్కృతి మన సొంతమని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఎందరో యోగులు, గురువులు, ఆచార్యులు, సాధువులు అందించిన మన ఆలోచనలు, ఆశయాలు, తాత్వికత శాశ్వతమని, అందుకే భరతజాతి వేలాది సంవత్సరాలుగా సజీవంగా మనగలుగుతోందని వివరించారు. ప్రఖ్యాత జైన ఆధ్యాత్మిక గురువు ఆచార్య శ్రీవిద్యానంద్‌జీ మహారాజ్ శత జయంతి వేడుకలు, ఏడాదిపాటు జరిగే శతాబ్ది ఉత్సవాలు శనివారం ఢిల్లీలో ప్రారంభమయ్యాయి. కేంద్ర సాంస్కృతిక శాఖ, భగవాన్ మహావీర్ అహింసా భారతి ట్రస్టు ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ పాల్గొన్నారు. ఆచార్య స్మారకార్థం తపాలా బిళ్ల ఆవిష్కరించారు. ఆచార్యుడి జీవిత విశేషాలతో కూడిన ఎగ్జిబిషన్ తిలకించారు. ఈ సందర్భంగా

(మిగతా 2వ పేజీలో)



## జూరాలకు సమాంతరంగా మరో బ్రిడ్జి

నూతన వంతెన నిర్మాణానికి

రూ.100కోట్లు ప్రాజెక్టుకు ముప్పు లేదు ప్రజల్లో

గందరగోళం సృష్టిస్తున్న ప్రతిపక్షాలు

పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో భ్రష్టుపట్టిన ఇరిగేషన్ శాఖ

ర్యాలంపాడు నిల్వ సామర్థం పెంపు : మంత్రి ఉత్తమ్‌కుమార్




## రాష్ట్రంలో 44 మంది డిఎస్పీల బదిలీలు

## కోర్టు భవనంపై నుంచి దూకిన కుటుంబం

భార్య మృతి.. భర్త, ఇద్దరు పిల్లలకు తీవ్రగాయాలు

భర్తపైనే మృతురాలి బంధువుల అనుమానం



వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం

ఆదివారం,
జూన్ 29, 2025

## విద్యుత్ ప్రాజెక్టుల్లో వేగం పెంచండి

చర్చించారు. వీటితోపాటు సింగరేణి ఏర్పాటు చేయనున్న గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్, బ్యాటరీ స్టోరేజీ సిస్టం వంటి ఇతర పనులపైనా భట్టి సమీక్షించారు. ఇంధన శాఖలోని అన్ని విభాగాల పనితీరును, చేపడుతున్న ప్రాజెక్టుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించేందుకు వీలుగా డాష్ బోర్డును రూపొందించాలని ఆదేశించారు. సమావేశంలో సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్, ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిత్తల్, తెలంగాణ రెడ్కో వైస్ చైర్మన్ అనీలా, సింగరేణి ఉన్నతాధికారులు ఎస్.డి.ఎం సుభానీ, చిరంజీవులు, జానకిరామ్, శ్రీనివాసులు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

**సింగరేణి ప్రమాద బీమా పథకం దేశానికి ఆదర్శం : ఉప ముఖ్యమంత్రి భట్టి**

హైదరాబాద్: సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సీసీఎల్)లో అమలు చేస్తున్న ప్రమాద బీమా పథకం దేశానికే ఆదర్శమని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఇటీవల ప్రమాదంలో మృతి చెందిన ఓ కార్మికుడి కుటుంబానికి రూ.1.2 కోట్ల బీమా సొమ్ము చెక్కును శనివారం మహాత్మా జ్యోతిబాఫూలే ప్రజా భవన్‌లో జరిగిన కార్యక్రమంలో రామగుండం%-%1 ఏరియాకు చెందిన సపోర్టు మెన్ పెంద్రి రంజిత్ కుమార్ భార్య లతకు అందజేశారు. సింగరేణి కార్మికుడు పెంద్రి రంజిత్ కుమార్‌కు ఎస్‌బీఐలో వేతన ఖాతా ఉంది. ఇటీవల ఆయన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ నేపథ్యంలో మృతుడి నామినీగా ఉన్న భార్య లతకు రూ.1.2 కోట్ల ప్రమాద బీమా కింద అందించారు. కార్యక్రమంలో ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిత్తల్, సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్, రెడ్కో వైస్ చైర్మన్, ఎండీ అనీలా, ఎస్‌బీఐ డీజీఎం నీలాక్షి సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆఖరి వ్యక్తికి సైతం సంక్షేమ పథకాలు

ప్రధాని మోదీకి కార్యక్రమ నిర్వాహకులు 'ధర్మ చక్రవర్తి' బిరుదు ప్రదానం చేశారు. అనంతరం ప్రధానమంత్రి మాట్లాడుతూ... ఈ బిరుదుకు తాను అర్హుడినని భావించడం లేదని చెప్పారు. కానీ, గురువులు, యోగుల నుంచి ఏదీ లభించినా దాన్ని ప్రసాదంగా స్వీకరించడం మన సంప్రదాయం, సంస్కృతిలో భాగమని తెలిపారు. అందుకే 'ధర్మ చక్రవర్తి' ప్రసాదాన్ని స్వీకరించి, భరతమాతకు అంకితం ఇస్తున్నానని ఉద్ఘాటించారు.

**మానవ జన్మకు అసలైన పరమార్థం అదే**

భారతీయ తాత్విక చింతనకు సేవ, మానవత్వం మూల స్తంభాలని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. హింసను హింసతోనే అణచివేసే ధోరణి ప్రపంచంలో కొనసాగిందని, కానీ, మన దేశం అహింస అనే ఆయుధం అందించిందని చెప్పారు. మానవ సేవే మహోన్నతం అని మన దేశం బోధించినట్లు తెలిపారు. షరతులు లేకుండా, నిస్వార్థంగా సాటి మానవులకు సేవ చేయడమే మానవ జన్మకు అసలైన పరమార్థమని వివరించారు. తమ ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ, అభివృద్ధి పథకాలకు అచార్య శ్రీవిద్యానంద్‌జీ మహారాజ్ ఆశయాలు, బోధనలే స్ఫూర్తి అని తెలిపారు. పీఎం ఆవాస్ యోజన, జల్‌జీవన్ మిషన్, ఆయుష్మాన్ భారత్ యోజన వంటి పథకాలను సంతృప్త స్థాయిలో అందించాలని నిర్ణయించామని చెప్పారు. సమాజంలో ఆఖరి వ్యక్తికి సైతం ఈ పథకాలు అందాలన్నదే తమ లక్ష్యమని స్పష్టంచేశారు. 'ప్రజలంతా కలిసి పని చేయాలి.. కలిసికట్టుగా ఎదగాలి' అని ఆచార్య విద్యానంద్‌జీ మహారాజ్ బోధించారని, అదే తమ సంకల్పమని ప్రధానమంత్రి తేల్చిచెప్పారు.

## కోర్టు భవనంపై నుంచి దూకిన కుటుంబం

### భార్య మృతి.. భర్త, ఇద్దరు పిల్లలకు తీవ్రగాయాలు


### భర్తపైనే మృతురాలి బంధువుల అనుమానం

మెదక్ : అత్త, భార్యపై హత్యాయత్నానికి పాల్పడిన కేసులో ఓ వ్యక్తి భార్యాపిల్లలతో కలిసి శనివారం మెదక్ జిల్లా కోర్టుకు వచ్చాడు. కేసుకు హాజరైన అనంతరం రాత్రి సుమారు 9 గంటల ప్రాంతంలో కుటుంబంతో కలిసి కోర్టు భవనం మూడో అంతస్తు నుంచి దూకాడు. ఘటనలో భార్య అక్కడికక్కడే దుర్మరణం చెందగా, ఇద్దరు పిల్లలు, అతడు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసుల కథనం ప్రకారం.. సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండల కేంద్రానికి చెందిన డాకొల్ల నవీన్ ఐదేళ్ల క్రితం మెదక్ జిల్లా రామాయంపేట మండలం లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన రమ్య (24)ను ప్రేమ వివాహం చేసుకున్నాడు. వీరికి మూడేళ్లలోపు ఆడపిల్లలు రుచిక, యశ్విక ఉన్నారు. గతేడాది నవీన్ తన అత్తగారిల్లు లక్ష్మాపూర్‌కు వచ్చి గొడవపడ్డాడు. ఈ క్రమంలో అత్త రాజమణి, భార్య రమ్యను చంపే ప్రయత్నం చేశాడు. ఈ కేసులో రామాయంపేటలో నవీన్‌పై హత్యాయత్నం కేసు నమోదుకాగా, జైలుకు కూడా వెళ్లి వచ్చాడు. ఈ క్రమంలో ఈ ఏడాది జనవరిలో రమ్య సైతం నవీన్‌పై వరకట్న వేధింపుల కేసు పెట్టింది. ఇటీవలే లోక్‌అదాలత్‌లో ఈ కేసుపై వారిద్దరూ రాజీపడినట్లు పోలీసులు తెలిపారు. కాగా, అత్త, భార్యపై హత్యాయత్నం కేసు విషయమై శనివారం కోర్టుకు హాజరైన నవీన్.. భార్య పిల్లలతో కలిసి కోర్టు భవనంపైనుంచి దూకాడు. భార్య అక్కడికక్కడే దుర్మరణం చెందగా నవీన్, పిల్లలు గాయపడ్డారు. వీరిని హుటాహుటిన మెదక్ జిల్లా కేంద్ర ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. అనంతరం మెరుగైన చికిత్సకోసం హైదరాబాద్‌కు తరలించారు. అదనపు ఎస్పీ మహేందర్ ఘటనాస్థలిని పరిశీలించారు. కాగా, నవీనే భార్యాపిల్లలను చంపే కుట్రలో భాగంగా భవనంపైనుంచి తోసిఉంటాడని రమ్య కుటుంబ సభ్యులు, బంధువులు అనుమానం వ్యక్తం చేశారు.

**తల్లడిల్లుతున్న చిన్నారులు..**

కాగా, బాలిక రుచికకు ఎడమ చేయి మూడు చోట్ల విరిగింది. ఛాతీలోనూ తీవ్ర గాయమైంది. ఏడాది న్నర వయసున్న యశ్విక నోట్లోని పళ్లన్నీ రాలిపో యాయి. తీవ్రగాయాలతో ఉన్న ఆ చిన్నారులను చూసిన వారంతా చలించిపోతున్నారు.

## రాష్ట్రంలో 44 మంది డిఎస్పీల బదిలీలు




రాష్ట్రంలో 44 మంది డిఎస్పీ(సివిల్)లను బదిలీచేస్తూ డిజిపి జితేందర్ శనివారం ఉత్తర్వులు జారీచేశారు. డిఎస్పీ పోస్టింగ్‌లలో జిహెచ్ఎంసి, హైడ్రా, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్‌లకు ప్రాధాన్యత ఇచ్చారు. వై.నాగేశ్వరరావుకు సిసిఎస్ సైబరాబాద్, ఆకుల చంద్రశేఖర్‌కు మహేశ్వరం (ట్రాఫిక్),కె.చంద్రశేఖర్‌రెడ్డికి మాధాపూర్(ట్రాఫిక్), వై.నర్సింహ్మారెడ్డిని జిహెచ్ఎంసి, పి.సత్తయ్యను రాచకొండ ఎస్ఒటి, జి.రణవీర్‌రెడ్డికి హైదరాబాద్ సిటి స్పెషల్ బ్రాంచ్, జి.విజయ్‌కుమార్‌కు యాదగిరిగుట్ట, ఎ.శ్రీనివాస్‌కు హైదరాబాద్ ఈస్ట్ జోన్(ట్రాఫిక్), ఎస్.సంపత్‌కుమార్‌కు రాచకొండ కమాండ్ కంట్రోల్, పి.రమేష్‌కుమార్‌కు ఆంటినార్కోటిక్ బ్యూరో, కె.శంకరయ్యకు సైబర్ సెక్యూరిటీ బ్యూరో, కె.రాంమోహన్ రెడ్డిని హెచ్ఎండిఏకు, ఎ.రవీందర్ రెడ్డిని సైబరాబాద్ సైబర్ క్రైమ్స్ లతో పాలు పలువురికి స్థానచలనం కల్పించి కొత్త పోస్టింగ్స్ ఇచ్చారు.

# భారత్‌కే ఫ్యూచర్: సీఎం రేవంత్



అభివృద్ధి చేస్తామన్నారు. ముఖ్యంగా ఓఆర్ఆర్ ఆవలి వైపున 30 వేల ఎకరాల్లో ప్రపంచశ్రేణి భారత్ ఫ్యూచర్ సిటీని ప్రతిపాదించామని.. అందులో క్రీడలు, ఏఐ, ఐటీ, కాలుష్యరహిత ఫార్మా రంగాలను అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఫ్యూచర్ సిటీలో పచ్చదనం కోసం దాదాపు 15 వేల ఎకరాల్లో పార్కులను, మిగతా ప్రాంతంలో మౌలిక సదుపాయాలను కల్పించనున్నట్లు వివరించారు. వచ్చే వందేళ్లలో హైదరాబాద్ అభివృద్ధికి ప్రణాళిక రచిస్తున్నామన్నారు.

**హైదరాబాద్‌ను ప్రపంచ శ్రేణి నగరంగా తీర్చిదిద్దేలా..**

'వాయు కాలుష్యంతో ఢిల్లీ, విపరీతమైన ట్రాఫిక్ సమస్యలతో బెంగళూరు, వరదలతో చెన్నై నగరాలు అతలాకుతలమవుతున్న పరిస్థితుల నుంచి పాఠాలు నేర్చుకోవాల్సిన అవసరం ఉంది. నగరంలో కాలుష్యాన్ని నివారించాలన్న లక్ష్యంతోనే విద్యుత్ వాహనాలపై రిజిస్ట్రేషన్ పన్నులను పూర్తిగా రద్దు చేశాం. జంట నగరాల్లో తిరుగుతున్న 3 వేల ఆర్టీసీ బస్సులను ఓఆర్ఆర్ బయటి ప్రాంతాలకు తరలించి వాటి స్థానంలో వచ్చే ఏడాదిలోగా 3 వేల విద్యుత్ వాహనాలను అందుబాటులోకి తెస్తున్నాం' అని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు.

**మోదీ, కిషన్‌రెడ్డి రాష్ట్రానికి ఏం ఇచ్చారు, తెచ్చారు?**

రాష్ట్రానికి ప్రధాని మోదీ ఇచ్చింది, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెచ్చింది ఏముందని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఢిల్లీకి యుమునా ఫ్రంట్, గుజరాత్‌కు నర్మదా రివర్ ఫ్రంట్ ఇచ్చారని.. తెలంగాణకు మూసీ రివర్ ఫ్రంట్ మాత్రం ఎందుకివ్వరని నిలదీశారు. చెన్నై, బెంగళూరు, ఏపీకి మెట్రో ఇచ్చారని.. కానీ హైదరాబాద్ మెట్రో రెండో దశకు మాత్రం మొండిచేయి చూపారని మండిపడ్డారు. తెలంగాణపై ఈ వివక్ష ఎందుకని ప్రశ్నించారు. నాలాలు, చెరువుల ఆక్రమణలను తొలగించే కార్యక్రమం చేపడితే దీన్ని కొందరు రాజకీయం చేసి అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తున్నారని రేవంత్ విమర్శించారు. 2028 వరకు రాజకీయాలు వద్దని.. వచ్చే మూడేళ్లపాటు రాష్ట్రాభివృద్ధి కోసం రాజకీయాలకు అతీతంగా అందరూ కలసి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఇటీవల 'ఎన్ కన్వెన్షన్' కూల్చివేత అనంతరం సినీనటుడు నాగార్జున అభివృద్ధిలో భాగస్వామినవుతానని ముందుకొచ్చారని సీఎం గుర్తుచేశారు. రెండు ఎకరాల స్థలాన్ని ప్రభుత్వానికి అప్పగించి చెరువును అభివృద్ధి చేసేందుకు సహకరిస్తామని చెప్పారన్నారు.

**1992లోనే ఐటీ రంగానికి పునాది**

హైదరాబాద్‌లో 1992లోనే హైటెక్ సిటీకి రాజీవ్‌గాంధీ టెక్నాలజీ పేరిట పునాది పడిందని.. అందుకోసం దివంగత పీజేఆర్ నాయకత్వంలో అప్పటి సీఎం నెదురుమల్లి జనార్దన్‌రెడ్డి, మాజీ ప్రధాని పీవీ నరసింహారావు శంకుస్థాపన చేశారని సీఎం రేవంత్ గుర్తుచేశారు. ఆ తర్వాత కాలంలో హైటెక్ సిటీ, సైబరాబాద్ సిటీ అభివృద్ధి చెందాయన్నారు. అందుకు కాంగ్రెస్ పార్టీ వేసిన పునాదులే కారణమన్నారు. పేదల సమస్యలు తీరుస్తూ జంట నగరాల అభివృద్ధికి దివంగత పీజేఆర్ అందించిన సేవలు చిరస్మరణీయమని సీఎం పేర్కొన్నారు. పీజేఆర్ పేరును ఫ్లైఓవర్‌కు పెట్టుకోవడం సముచితమన్నారు. తగిన స్థలం గుర్తిస్తే పీజేఆర్ విగ్రహాన్ని ఈ ప్రాంతంలో ఏర్పాటు చేస్తామని చెప్పారు.

**నాడు భయం.. నేడు కళకళ**

గచ్చిబౌలి, శేరిలింగంపల్లి ప్రాంతంలో ఒకప్పుడు సాయంత్రం 6 దాటితే జనసంచారం లేక అక్కడ నివసించే వారు భయపడే పరిస్థితి ఉండేదని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. కానీ ప్రస్తుతం ఈ ప్రాంతం అభివృద్ధిలో దూసుకుపోయిందని.. గూగుల్, మైక్రోసాఫ్ట్ లాంటి ఫార్చ్యూన్ 500 కంపెనీలతో కళకళలాడుతోందని చెప్పారు. దీనివల్ల లక్షలాది మంది యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించాయన్నారు. ఆటంకాలను అధిగమించి కంచ గచ్చిబౌలి భూములను అభివృద్ధి చేస్తామని సీఎం రేవంత్ చెప్పారు. అక్కడి భూముల అభివృద్ధికి ఏర్పడిన ఆటంకాలు తాత్కాలికమేనని వ్యాఖ్యానించారు. కొత్త కంపెనీల ఏర్పాటుతో లక్షలాది ఉద్యోగాలు వస్తాయన్నారు. మరింత మంది యువతకు ఉద్యోగాలు కల్పించాలన్న ఉద్దేశంతోనే రూ. 2.8 లక్షల కోట్ల విదేశీ పెట్టుబడులను తమ ప్రభుత్వం సాధించిందని సీఎం రేవంత్ గుర్తుచేశారు. కార్యక్రమంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, మేయర్ విజయలక్ష్మి, ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి, అద్దంకి దయాకర్, ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, ఉన్నతాధికారులు, పీజేఆర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణ కమిటీకి ఆరు పేజీల లేఖ ఇచ్చిన కొండా మురళి

వెళ్లాయని తెలిపారు. ఈ పరిణామంతో సీటు కోల్పోయిన కాంగ్రెస్ సీనియర్ నేత రామసహాయం సురేందర్‌రెడ్డి.. అందుకు తానే కారణమని చెబుతూ రాజకీయాలకు దూరమయ్యారని చెప్పారు. ఇప్పుడు ఆయన అల్లుడు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి జిల్లాకు ఇన్‌చార్జి మంత్రిగా వచ్చి, ఆ కోపంతో తన సతీమణి, మంత్రి కొండా సురేఖపై కక్ష పూరితంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించినట్లు తెలిసింది. మహబూబాబాద్ జిల్లాకు చెందిన వేం నరేందర్‌రెడ్డి గతంలో కొండా సురేఖపై పోటీ చేస్తే 2 వేల ఓట్లు మాత్రమే వచ్చాయని, డీలిమిటేషన్‌లో ఆయన సీటు ఎగిరిపోయేందుకు కూడా తానే కారణమని నరేందర్‌రెడ్డి కోపం పెంచుకున్నారని లేఖలో పేర్కొనట్లు సమాచారం.

**మా సాయం పొంది.. మాకే వ్యతిరేకంగా..**

జిల్లాలోని కాంగ్రెస్ ఎమ్మెల్యేల గురించి కూడా కొండా మురళి తన లేఖలో వివరించినట్లు తెలిసింది. వర్ధన్నపేటలో తమ ప్రభావం బలంగా ఉంటుందని, స్థానిక ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజుతో సత్సంబంధాలున్నట్లు తెలిపారు. భూపాలపల్లి నుంచి గత ఎన్నికల్లో తననే పోటీ చేయాలని ప్రజలు కోరినా టీడీపీ నుంచి వచ్చిన గండ్ర సత్యనారాయణకు మద్దతిచ్చామని, ఇప్పుడు ఆయన తమకు వ్యతిరేకంగా ఇతర నేతలతో కలిశారని ఆగ్రహం వ్యక్తంచేసినట్లు సమాచారం. ములుగు నియోజకవర్గానికి చెందిన మంత్రి సీతక్కతో తమకు ఎలాంటి విభేదాలు లేవని మురళి తెలిపారు. మంత్రులు సురేఖ, సీతక్క మధ్య గ్యాప్ వచ్చిందని కడియం శ్రీహరి మీడియాలో పెయిడ్ ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. రేవూరి ప్రకాశ్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న పరకాల పూర్తిగా తమ నియోజకవర్గమేనని, అందులోనే తమ స్వగ్రామం ఉందని గుర్తుచేసిన ఆయన.. ఎన్నికల సమయంలో రేవూరి అభ్యర్థన మేరకు మనస్ఫూర్తిగా సహకారం అందించినట్లు తెలిపారు. అయినా ప్రకాశ్‌రెడ్డి తమకు వ్యతిరేకంగా గూడుపుఠాణీ రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డట్లు తెలిసింది. నాయిని రాజేందర్‌రెడ్డి (వరంగల్ వెస్ట్) కూడా ఎన్నికల సమయంలో తమ మద్దతు కోరారని, ఇప్పుడు తమ నియోజకవర్గంలోకి వచ్చి (వరంగల్ ఈస్ట్) ఎలక్ట్రిసిటీ అధికారులకు పోస్టింగులు ఇప్పించుకుంటున్నారని అభ్యంతరం తెలిపారు. తమ పరిధిలోనికి వచ్చే ఎంజీఎం ఆస్పత్రిలో ఆకస్మిక తనిఖీలు చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. జనగామలో కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి తమతో బాగానే ఉంటున్నారని వెల్లడించారు. స్టేషన్‌ఘన్‌పూర్‌కు చెందిన కడియం శ్రీహరి బీఆర్ఎస్ నుంచి వచ్చి స్థానిక కాంగ్రెస్ ఇన్‌చార్జి ఇందిరకు చుక్కలు చూపిస్తున్నారని, కేడర్‌ను టార్చర్ చేస్తున్నారని ఆరోపించారు. పాలకుర్తిలో యశస్వినిరెడ్డి, డోర్నకల్ రాంచంద్రునాయక్‌లతో కూడా తమకు ఇబ్బంది లేదని మురళి తెలిపినట్లు సమాచారం. డీసీసీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ఇప్పటివరకు ఒక్క ఎన్నిక కూడా గెలవలేదని తెలిపారు.

**మా పవర్ గురించి చెప్పాల్సిన పనిలేదు**

తాము బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వచ్చేటప్పుడు 26 మంది కార్పొరేటర్లు తమతో వచ్చారని, వరంగల్‌లో కొండా దంపతుల పవరేంటో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదని కూడా ఆ లేఖలో మురళి పేర్కొన్నట్లు తెలిసింది. అయితే, ఆ లేఖ గురించి తనకు తెలియదని, బయట ఏం ప్రచారం జరుగుతుందో తన దృష్టికి రాలేదని క్రమశిక్షణ కమిటీ భేటీ అనంతరం విలేకరులతో మాట్లాడుతూ కొండా మురళి వ్యాఖ్యానించడం కొసమెరుపు.

# జూరాలకు సమాంతరంగా మరో బ్రిడ్జి

### నూతన వంతెన నిర్మాణానికి రూ.100కోట్లు ప్రాజెక్టుకు ముప్పు లేదు ప్రజల్లో

### గందరగోళం సృష్టిస్తున్న ప్రతిపక్షాలు

### పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో భ్రష్టుపట్టిన ఇరిగేషన్ శాఖ

### ర్యాలంపాడు నిల్వ సామర్థం పెంపు : మంత్రి ఉత్తమ్‌కుమార్




గద్వాల : జోగులాంబ గద్వాల జిల్లాలో జూరాల ప్రాజెక్టుకు సమాంతరంగా రూ 100 కోట్లతో మరో బ్రిడ్జి నిర్మాణాన్ని చేపడతామని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రె డ్డి వెల్లడించారు. ధరూర్ మండల పరిధిలోని నెట్టెంపాడు లిఫ్ట్‌లో భాగంగా నిర్మించిన ర్యాలంపాడు రి జర్వాయర్, జూరాల ప్రాజెక్ట్‌ను ఆయన శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా జూరాల డ్యాం గే ట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ.. జూరాల గ్యాంటీ క్రేన్ కోసం రూ.3.50 కోట్లు మంజూరు చేస్తామని, ఈ ప్రాజెక్టుకు ఎలాం టి ముప్పు లేదని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం ప్రాజెక్టుల మెయింటినెన్స్‌ను, నీటిపారుదల శాఖల ను నిర్వీర్యం చేసిందని మండిపడ్డారు. తాము అధికారంలోకి వచ్చాక ఒక్కొక్కటిగా రిపేర్లు చేస్తూ వస్తున్నామని అన్నారు. జూరాల ప్రాజెక్టు దగ్గర ఎలాం టి ఇబ్బంది లేకున్నా ప్రతిపక్షాలు కావాలని ప్రజల్లో గందరగోళం సృష్టిస్తున్నాయని మండిపడ్డారు. దశాబ్దకాలం నుండి జూరాల ప్రాజెక్టు దగ్గర గ్యాంటీ క్రేన్ అవసరం ఉందని డిమాండ్ ఉన్నప్పటికీ పట్టించుకోని గత పాలకులు ఏమాత్రం పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. కానీ ఆ నేతలు ఇప్పుడు రాద్ధాంతం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. 90% కంప్లీట్ అయిన నెట్టెంపాడు ప్రాజెక్టును పూర్తిచేయలేని దద్దమ్మ ప్రభుత్వం బిఆర్ఎస్ సర్కార్ అని మండిపడ్డారు. ర్యాలంపాడు రిజర్వాయర్ కూడా రిపేర్లు చేసి 4 టిఎంసిల నీరు నిల్వ ఉంచేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఇరిగేషన్ శాఖను భ్రష్టుపట్టించారని మండిపడ్డారు. వారి పాలనలో ప్రాజెక్టులు కొత్తవి కట్టకపోగా, పాత వాటిని మూలకు వేశారని ఆరోపించారు. జూరాల ప్రాజెక్టు కెపాసిటీ తగ్గిపోయిందని, దానిని పెంచేందుకు పూడికతీత పనులను కూడా చేపడతామని అన్నారు. జూరాల ప్రాజెక్టు పర్యటనకు వచ్చిన మం త్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, వాకిటి శ్రీహరిలకు స్థా నిక ఎంఎల్ఎ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఘన స్వా గతం పలికారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి హెలికాప్టర్ ద్వారా హైదరాబాద్ నుంచి గద్వాలకు చేరుకోగా హెలిపాడ్ దగ్గర చేరుకున్న ఎంఎల్ఎ, జడ్పీ మాజీ ఛైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య స్వాగతం పలికారు.

**ముందుగా ర్యాలంపాడు రిజర్వాయర్‌కు**

భారీ నీటి పారుదల శాఖ మంత్రి ముందుగా గద్వాల చేరుకొని అక్కడి నుంచి జూరాల ప్రాజెక్టుకు వెళ్లేందుకు రూట్ మ్యాప్ ఉంది. కానీ ఆకస్మాత్తుగా స్థానిక ఎంఎల్ఎ కోరిక మేరకు మంత్రి తన పర్యటనలో మార్పు చేసుకొని ముందుగా ర్యాలంపాడు రిజర్వాయర్ దగ్గరికి వెళ్లి అక్కడ లీకేజీని పరిశీలించారు. అక్కడి నుంచి నేరుగా జూరాలకు చేరుకొని గేట్లను పరిశీలించారు. ఆ తర్వాత గద్వాల కలెక్టరేట్‌కు చేరుకొని ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎలు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, మేఘా రెడ్డి, పర్ణికా రెడ్డి, ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ఎఐసిసి సెక్రటరీ సంపత్ కుమార్, సిఇ సత్యనారాయణ రెడ్డి, ఎస్‌సి రహీముద్దీన్, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

# నేడు రాష్ట్రానికి కేంద్రమంత్రి అమిత్‌షా



కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఈ నెల 29 ఆదివారం రాష్ట్రానికి రానున్నారు. ఆదివారం ఉదయం 11.25 గంటలకు గుజరాత్‌లోని అహ్మదాబాద్ ఎయిర్ పోర్టు నుంచి బయలుదేరి మధ్యాహ్నం ఒంటి గంటకు బేగంపేట విమానశ్రయానికి చేరుకుంటారు. మధ్యాహ్నం 1.45 గంటలకు బేగంపేట్ నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో నిజామాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని హెలిప్యాడ్ వద్దకు చేరుకుని అక్కడి నుంచి వినాయక్ నగర్‌లో ఏర్పాటు చేసిన జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్నీ మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభిస్తారని పార్టీ వర్గాల సమాచారం. మధ్యాహ్నం రెండు నుంచి రెండున్నర వరకు జాతీయ పసుపు బోర్డు కార్యాలయంలోనే అమిత్‌షా ఉంటారు. మధ్యాహ్నం 2.35 గంటలకు నిజామాబాద్‌లో ఏర్పాటు చేసిన డి.శ్రీనివాస్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తారు. మధ్యాహ్నం 2. 45 నుంచి 4 గంటల వరకు పాలిటెక్నిక్ గ్రౌండ్‌లో జరిగే కిసాన్ మహా బహిరంగ సభలో పాల్గొని ప్రసంగిస్తారు. సాయంత్రం 5 గంటలకు బేగంపేట ఎయిర్ పోర్టుకు చేరుకుని ఢిల్లీకి తిరుగు ప్రయాణం అవుతారని ఆయా వర్గాలు పేర్కొన్నాయి.

# మీ అయ్యకు రాజకీయ బిక్ష పెట్టింది టిడిపి పార్టీ... లిక్కర్ స్కామ్‌లో ఇరికిన నీకు.. మచ్చలేని మా చంద్రున్ని విమర్శించే స్థాయానీది

**-మల్కాజిగిరి మేడ్చల్ జిల్లా టిడిపి పార్లమెంటరీ అధ్యక్షుడు కందికంటి అశోక్ గౌడ్**

**మచ్చలేని మా నాయకుడు ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును విమర్శించడానికి నీకు నోరు ఎలా వచ్చింది కవితమ్మ**

**- కంది కంటి అశోక్ గౌడ్**



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- నిన్న మొన్నటి వరకు లిక్కర్ మాఫియాలో ఇరుక్కుని జైలు పాలైన ఎమ్మెల్సీ కవిత నీకు మా మచ్చలేని నాయకుడు చంద్రబాబు నాయుడుని విమర్శించే స్థాయి ఉందా అని, అసలు మీ అయ్యకు రాజకీయ బిక్ష పెట్టిందే తెలుగుదేశం ప్రభుత్వమని, అవన్నీ మరిచి నీ నోటికి వచ్చినట్లు మాట్లాడితే ప్రజలు ఎవరు సహించరని మల్కాజిగిరి మేడ్చల్ జిల్లా టిడిపి పార్లమెంటరీ అధ్యక్షుడు కందికంటి అశోక్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ సెంటిమెంటుతో విద్యార్థులకు ప్రజలకు మాయమాటలు చెప్పి పది సంవత్సరాలు అధికారం చేపట్టి లక్షల కోట్ల రూపాయలు దోచుకున్న సంఘటన మీ అయ్య కేసీఆర్ మీ అన్న కేటీఆర్ అని ఆయన అన్నారు. వేలాదిమంది విద్యార్థుల ప్రాణ త్యాగం.. నీ అయ్యది అధికార యోగం.. భోగం చేసిన ఘనత మీ కుటుంబానికి దక్కిందన్నారు. ప్రజలు మీ అయ్యను నమ్మి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం తీసుకువస్తే పది సంవత్సరాల లో బడుగు బలహీన వర్గాలకు, విద్యార్థులకు ఉద్యమకారులకు న్యాయం చేస్తారని వారిని నట్టేట ముంచిన ఘనత మీ అయ్యకే దక్కిందని ఆయన పేర్కొన్నారు. కాళేశ్వరం పేరుతో కోట్లాది రూపాయలు గడించిన ఘనత మీ కుటుంబానికి దక్కిందని ఆయన అన్నారు. ఫోన్ టాపింగ్ ల పేరుతో మీ అన్న కేటీఆర్, మహిళా మణులను ఇబ్బందుల గురిచేస్తూ, అన్ని వర్గాల ప్రజలను బ్లాక్ మెయిల్ చేసి పెద్ద ఎత్తున కోట్లాది రూపాయల సంపాదించిన మూర?త్వపు నాయకుడు కేటీఆర్ ని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ జిల్లాలలో తెలంగాణ జాగృతి అని పేరు పెట్టి,బతుకమ్మ మన సంప్రదాయకం పండుగ అని, ఆ పండుగ ఎవరికి తెలియదు అన్నట్టుగా బతుకమ్మల పేరుతో టిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల హాయములో కోట్ల రూపాయలు సంపాదించిన ఘనత నీదని ఆయన ఎద్దేవా చేశారు. ఇక్కడ కోట్లాది రూపాయల సరిపోవనే అక్కసుతో ఢిల్లీలో లిక్కర్ స్కామ్ లో చేస్తూ కోట్లాది రూపాయల సంపాదనకు మరిగి భారతదేశంలో మహిళల పరువు తీసిన ఘనత నీకే దక్కిందని, అలాంటి నీచమైన పనులు చేసిన నీకు మచ్చలేని మా టిడిపి నాయకుడు ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదని ఆయన అన్నారు. సముద్రంలో కలిసిపోతున్న నీరును కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో బలకచర్లకు తీసుకుపోయి రాయలసీమకు తాగునీటి సమస్యను పరిష్కరించాలనే ఘనత మా ఆంధ్ర ముఖ్యమంత్రి చంద్రబాబు దేనిని ఆయన వివరించారు. దీనిని కూడా రాజకీయం చేస్తూ తెలంగాణ ప్రాంతాన్ని నీళ్లు రాకుండా చేశారని అధికార కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్ పార్టీ రాజకీయం చేయడం తగదని, ఈరోజు ఉమ్మడి తెలంగాణ ఆంధ్ర రాష్ట్రం బాగుపడిందంటే చంద్రబాబు నాయుడు గొప్పతనమైన ని ఆయన హయంలోనే తెలంగాణ రాష్ట్రం ఆంధ్ర రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని, ఆ విషయం తెలవని ఈ మూరు?లు చంద్రబాబును విమర్శించడం వారి స్థాయిని దిగజార్చి మాట్లాడడం భావ్యం కాదన్నారు. ఆనాటి నుండి నేటి వరకు సైతం పాలన అభివృద్ధిలో చంద్రబాబు నాయుడుని ఆదర్శంగా తీసుకొని ఉమ్మడి రాష్ట్రాలు అభివృద్ధి చెందిన విషయం అందరికీ తెలిసిందేనని మల్కాజ్గిరి మేడ్చల్ పార్లమెంటరీ అధ్యక్షుడు కందికంటి అశోక్ గౌడ్ అన్నారు.



## నూతన బోరెవెల్స్ మరియు సీసీ రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ జూన్ 28(వాయిస్ టుడే): (కుత్బుల్లాపూర్ నియోజకవర్గం) నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని లోని 21 డివిజన్ సాయి నగర్ స్మశాన వాటికలో నీరు లేక మరియు పాదచారులకు ఇబ్బంది పడుతున్నామని గత నేల లినియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి సంప్రదించి విన్నపించగా సదరు అధికారులతో మాట్లాడి మునిసిపల్ ఫండ్స్ ద్వారా నూతన బోరెవెల్స్ మరియు సీసీ రోడ్డు మంజూరు చేయించి . ఈరోజు నూతన బోరెవెల్స్ మరియు సీసీ రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించిన లికుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి మరియు %చీవీజ% అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి . అనంతరం బస్తి వాసులు హర్షం వ్యక్తం చేస్తూ శాల్వాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో %చీవీజ% జనరల్ సెక్రటరీ కోలన్ జీవన్ రెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఓబీసీ సెల్ కన్వీనర్ షెక్ బిక్కన్ షా, మల్లికార్జున్, ప్రవీణ్, నిర్మల, యాదమ్మ, చంద్రకళ, లక్ష్మి, అంజాద్, రఫాత్, మురళి, మీడ శ్రీను, అఖిల్, రహీమ్, వాజిద్, రవి, శేఖర్, సంజీవ రెడ్డి, ఉప్పలయ్య, కార్తీక్, సంతోష్, శ్రవణ్, వీరబాబు, నారాయణా రెడ్డి, మధు, వెంకన్న, విజయ్ మరియు బస్తి వాసులు పాల్గొన్నారు.



## చర్లపల్లి డివిజన్లో డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాలని సౌమ్య మిశ్రాని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- ఉప్పల్ నియోజకవర్గంలోని నియోజకవర్గంలో ఎన్నో యేండ్ల నుండి చర్లపల్లి డివిజన్ సంబంధించిన కాలనీల కి చెందిన రెడ్డి కాలనీ, భగవాన్ కాలనీ, కృష్ణ నగర్, ఎం ఆర్ ఆర్ కాలనీ నుండి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ లేక వర్షకాలం నుండి నీరు బయటికి పోలేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.విషయం తెలుసుకున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జైల్ కి వెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.సానుకూలంగా స్పందించిన జైళ్ల డైరెక్టర్ జనరల్‌గా సౌమ్య మిశ్రా అక్కడికి వెళ్లి సమస్య పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వారం రోజుల క్రితం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం లో హోం శాఖ ప్రత్యేక కార్యదర్శి రవి గుప్త ని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కలవగా వెంటనే సౌమ్య మిశ్రా కి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మహేష్ గౌడ్ ,రెడ్డి కాలనీ ప్రెసిడెంట్ భూమి రెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకట్ రామ్ రెడ్డి, జీవన్ రెడ్డి, సురేందర్ రెడ్డి, వెలుమ రెడ్డి అమరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్ట్, టీవీ యాంకర్ స్వేచ్ఛకు నివాళులర్పించిన టీడబ్ల్యూజేఎఫ్ నేతలు



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- సీనియర్ జర్నలిస్టు,టీవీ యాంకర్,కవయిత్రి స్వేచ్ఛ అకాల మరణం పట్ల తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజే ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ సంతాపం తెలియజేశారు. శనివారం ఆయన పార్శిగుట్టలో స్వేచ్ఛ భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. మామిడి సోమయ్య తో పాటు ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య, ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, గుడిగ రఘు,రాజశేఖర్, కార్యదర్శి సలీమా తదితరులు స్వేచ్ఛ భౌతిక కాయానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ, మీడియారంగంలో చురుకైన జర్నలిస్టుగా, రచయితగా ఎంతో ధైర్యంతో ముందుకు సాగుతున్న స్వేచ్ఛ మరణాన్ని జీర్ణించుకోలేక పోతున్నామని,ఆమె ఆత్మహత్య చేసుకుందంటే నమ్మలేక పోతున్నామని అన్నారు. స్వేచ్ఛ మరణంపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. స్వేచ్ఛ మరణంతో రాష్ట్రం ఒక మంచి మహిళా జర్నలిస్టును కోల్పోయిందని అన్నారు. స్వేచ్ఛ మరణం సమాజానికి తీరని లోటని ఆయన పేర్కొంటూ, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని అన్నారు. అదేవిధంగా స్వేచ్ఛ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## పీజేఆర్ పేరును ఫ్లై ఓవర్‌కు పెట్టడం అభినందనీయం

**ఈ ప్రాంత అభివృద్ధికి పీజేఆర్ ఎనలేని కృషి చేశారు**

**సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు.........**

**కూకట్ పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి**



కూకట్‌పల్లి, జూన్28(వాయిస్ టుడే)బీ మాజీ మంత్రి, సీఎల్పీ నేత పబ్బతిరెడ్డి జనార్దన్ రెడ్డి ఖైరతాబాద్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించి అభివృద్ధికి కృషి చేస్తూనే పేదల పెన్నిధిగా పేరుగాంచిన పీజేఆర్ పేరును కొండాపూర్ - గచ్చిబౌలి ఫ్లైఓవర్ కు నామకరణం చేయడం అభినందనీయ మని కూకట్ పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి అన్నారు. పీజేఆర్ పేరున ఫ్లైఓవర్ ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల నాయకునిగా ఒకప్పటి ఖైరతాబాద్ నియోజకవర్గంకు ప్రాతినిధ్యం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో సమస్యలపై గళం విప్పిన నేత పీజేఆర్ అని కూకట్ పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ అన్నారు. రాజకీయ గురువైన ఒకప్పటి ఖైరతాబాద్ నియోజకవర్గంకు ప్రాతినిధ్యం వహించి రాష్ట్ర నేతగా నేతగా పీజేఆర్ ఎదిగారని కొనియాడారు. ఆయన సేవలకు గుర్తింపుగా గచ్చిబౌలిలోని ఓ ఆర్ ఆర్ ఫ్లైఓవర్‌కు "పీ.జె.ఆర్ ఫ్లైఓవర్"గా నామకరణం చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డికి, కూకట్ పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి రాష్ట్ర ప్రజల తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. గతంలో అనేక ప్రతిపాదనలు చేసినా మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నామని స్పష్టం చేశారు. పీ.జె.ఆర్ మన మధ్య లేకపోయినా, ఆయన చేసిన త్యాగాలు, సేవలు ప్రజల హృదయాల్లో శాశ్వతంగా వెలుగుతూనే ఉంటాయని కూకట్ పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి అన్నారు.



## మహా న్యూస్ కార్యాలయంపై దాడిని ఖండించిన చందు జనార్దన్

హైదరాబాద్ : జూన్ 28 (వాయిస్ టుడే) రాష్ట్రం లో ప్రముఖ మీడియా ఛానల్ మహా న్యూస్ ప్రధాన కార్యాలయంపై జరిగిన దాడి ని ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్స్ అసోసియేషన్ వ్యవస్థాపకులు చందు జనార్దన్ ఖండించారు.హైదరాబాద్ లోని మహా టీవీ కార్యాలయంపై దాడి పట్ల విచారం వ్యక్తం చేశారు.ప్రజాస్వామ్యంలో దాడులకు తావు లేదని చందు జనార్దన్ అన్నారు.మిత్రుడు మహా టీవీ ఎండి అండ్ చైర్మన్ వంశీ గారికి మహా టీవీ టీమ్ కి జర్నలిస్ట్ లకు చందు జనార్దన్ సంఘీభావం ప్రకటించారు.



## బంగారు మైసమ్మ అమ్మవారి బోనాల కార్యక్రమంలో పాల్గొన్న శంభీపూర్ క్రిష్ణ

కుత్బుల్లాపూర్ జూన్ 28(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని సారేగూడెం శ్రీ లక్ష్మీ నగర్ లో నిన్న సాయంత్రం గ్రామస్థులు ఏర్పాటు చేసిన బంగారు మైసమ్మ అమ్మవారి బోనాల జాతర కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ బోనాల జాతర కార్యక్రమంలో పాల్గొనటం ఎంతో సంతోషంగా ఉందన్నారు..

ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్ మహేందర్ యాదవ్, పాక్స్ డైరెక్టర్ అర్కల జీతయ్య, బీఅర్ఎస్ దుండిగల్ మున్సిపాలిటీ జెనరల్ సెక్రటరీ కోల్తుర్ మల్లేష్ ముదిరాజ్, వార్డు ప్రెసిడెంట్ శంభీపూర్ సుదర్శన్, నాయకులు కొత్తగూడెం శ్రీశైలం ముదిరాజ్, కొత్తగూడెం యాదగిరి, నాగార్జున, బాల్ రాజు, శ్రీకాంత్, కాలనీ ప్రెసిడెంట్ నాదెండ్ల నాగరాజు, కాలనీ సభ్యులు మురళి, రామ్ బాబు, నవీన్, విజయ్, మచేందర్, వీరస్వామి, శ్రీను, మరియు స్థానికులు, గ్రామస్థులు, నాయకులు పాల్గొన్నారు.




## జొప్లా ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ సందర్శించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ జూన్ 28(వాయిస్ టుడే): హైదరాబాద్ మల్లాపూర్ జొప్లా ఎంప్లాయిస్ యూనియన్ సభ్యుల విన్నపం మేరకు లిమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,కార్మిక యూనియన్ అధ్యక్షులు కూన శ్రీశైలం గౌడ్ జొప్లా ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీని సందర్శించి ఎంప్లాయిస్ యూనియన్ సమస్యలపై కంపెనీ ఎండీ మాట్లాడడం జరిగింది. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ కార్మికులతో కలిసి INTUC జెండాను ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. జొప్లా ఎంప్లాయిస్ యూనియన్ అగ్రిమెంట్, ఎంప్లాయిస్ ఇంక్రిమెంట్ వాటిపై కంపెనీ ఎండీ శ్రీనివాస్ మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేశారు..

కార్మికుల, కర్షకుల సమస్యలపై నిరంతరం పోరాడుతు.. కార్మికుల అభివృద్ధికి దోహదపడతానన్నారు. కార్మికుల యూనియన్ ప్రెసిడెంట్ కూన శ్రీశైలం గౌడ్ ఎల్లప్పుడు మాకు అండగా ఉంటారని జోప్లా ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జోప్లా ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ సెక్రెటరీ చంద్రమౌళి గౌడ్, వైస్ ప్రెసిడెంట్ వివిఎన్ మూర్తి, కె. ప్రవీణ్, ట్రెజరర్ బాలకృష్ణ,జాయింట్ సెక్రెటరీ బాబు కుమార్ మరియు యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## నూతన బోరెవెల్స్ మరియు వాటర్ ట్యాంక్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్నా కోలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ జూన్ 28(వాయిస్ టుడే): నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి పరిధిలోని కౌసల్య కాలనీ లోని చిల్డ్రన్స్ పార్క్ లో నీరు లేక ఇబ్బంది పడుతున్నామని గత నేల లినియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి సంప్రదించి విన్నపించగా సదరు అధికారులతో మాట్లాడి నూతన బోరెవెల్స్ మంజూరు చేయించి మరియు తన సొంత ఖర్చుతో వాటర్ ట్యాంక్ (10,000%హ్‌తీం% ) ఇప్పించడం జరిగింది. కావున ఈరోజు నూతన బోరెవెల్స్ మరియు వాటర్ ట్యాంక్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించిన లికుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి మరియు %చీవీజ% అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి అనంతరం కాలనీ అసోసియేషన్ వారు హర్షం వ్యక్తం చేస్తూ శాల్వాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు తిరుపతి రెడ్డి, కృష్ణ యాదవ్,వేణు గోపాల్ రెడ్డి, నవీన్, హరీష్ రెడ్డి, గంగ రెడ్డి, సంతోష్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, ప్రసాద్ రావు, వెంకట్ రెడ్డి, రంజిత్, నాగేశ్వర్ రెడ్డి మరియు కాలనీ అసోసియేషన్ వాసులు పాల్గొన్నారు.

## బోనాల పండుగను పురస్కరించుకుని శాంతి కమిటీ సమావేశం

### బాలానగర్ ఏసీపీ పి. నరేష్ రెడ్డి




కూకట్ పల్లి: జూన్ 28(వాయిస్ టుడే): ఈనెలలో జరగనున్న ఆషాఢం బోనాల జాతరకు ఆలయ కమిటీలు ప్రత్యేక చొరవ తీసుకొని భక్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని, బోనాల ఉత్సవాలను పురస్కరించుకుని తొట్టెల, ఫలహారం బండ్ల ఊరేగింపులలో ఎలాంటి అవంచానియా సంఘటనలు తలెత్తకుండా తీసుకోవలసిన జాగ్రత్తల పై బాలానగర్ పోలీసులు ఆలయ కమిటీ సభ్యులు, నిర్వాహకులతో శాంతి సమావేశం సీఐ నర్సింహా రాజు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బాలానగర్ ఏసీపీ పి. నరేష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ స%శీ%స్కృతి సాంప్రదాయాలకు అద్దంపట్టే బొనాల పండుగ సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యానికి ప్రతీక అని అమ్మవారి స్ఫూర్తితో అందరూ శాంతియుతంగా బోనాల జాతరను జరుపకోవాలని ఏసీపీ నరేష్ రెడ్డి పేర్కొన్నారు. ఆలయ కమిటీ సభ్యులకు, నిర్వాహకులకు పలు కీలక సూచనలు చేశారు, ఇందులో భాగంగా స్థానికులు పోలీసులకు మద్దతుగా ఉంటూ రాబోయే బోనాల పండుగను శాంతియుత వాతావరణంలో జరిగే విధంగా చూడాలని, శాంతి భద్రతలను పరిరక్షించడానికి బాలానగర్ ఖ్యాతిని కాపాడేందుకు ఉత్సవ కమిటీ సభ్యుల, నిర్వాహకులు అవిశ్రాంత కృషిని కొనసాగించా లని కోరారు. నిర్వాహకులు ప్రతిఒక్కరు మీసేవ ద్వారా తాగు అనుమతులు తీసుకోవాల్సిందిగా కోరారు. మాదక ద్రవ్యాలకు అడ్డుకట్ట, మహిళల భద్రత, ట్రాఫిక్ సమస్యలపై క్షేత్ర స్థాయిలో ఉండే నిర్వాహకులు తగిన సహకారం అందించాలన్నారు. బోనాల పండుగ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నమన్నారు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు వార్తలు, పుకార్లు వ్యాపించి శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు సరితారెడ్డి, హాజీ మియా, నర్సింహులు, పీఎస్ఐలు వెంకటేశం, వినోద్, ఏఎస్ఐ హనుమయ్య, ఇతర సిబ్బంది ఆలయ కమిటీ సభ్యులు, బోనాల నిర్వాహకులు పాల్గొన్నారు.




## భూభారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి డిస్పోజల్ చేయాలి

### - రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి


భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- భూభారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి డిస్పోజల్ చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. శనివారం రోజు భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో భూభారతి సదస్సులో వచ్చిన దరఖాస్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తగు సూచనలు సలహాలు తెలియజేశారు. వచ్చిన ప్రతి దరఖాస్తును భూ భారతి లో నమోదు చేయాలన్నారు. ప్రతి దరఖాస్తుకు నోటీసు జారీ చేసి విచారణ చేసిన అనంతరం భూ సమస్య దరఖాస్తులు పెండింగ్ లేకుండా వెంటనే పరిష్కరించి ఫైల్ ఎప్పటికపుడు డిస్పోజ్ చేయాలన్నారు.ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలిస్తూ , భూ సంబంధిత సమస్యలు మార్పులు, చేర్పులు పాత రికార్డుల ఆధారంగానే పరిష్కరించాలని సూచించారు. ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి సంబంధిత అధికారులు, సిబ్బంది ఉన్నారు.



## పాఠశాలను ఆస్మిక తనిఖీ చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: కూర బాగోలేదని విద్యార్థులు చెప్పడం తో వంట మనుషులు, మధ్యాహ్న భోజన ఇంచార్జి టీచర్ పై బీర్ల అయిలయ్య యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు శనివారం రోజు మధ్యాహ్నం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే అయిలయ్య ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. పాటశాలల్లో తనిఖీ చేస్తున్న సందర్భంలో విద్యార్థులు మధ్యాహ్న భోజనంలో వండిన కూర బాగోలేదని ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తెలుపగా వంట మనుషులను మందలించారు. ఈ సందర్భంగా లో మధ్యాహ్న భోజనం ఇంచార్జి ఎవరు అని అడుగగా అక్కడకి వచ్చిన టీచర్ ను బీర్ల అయిలయ్య కూర బాగోలేదని మండిపడ్డారు, దీంతో ఆ టీచర్ వినూత్నమైన రీతిలో, వెలుచుపుతూ బీర్ల అయిలయ్య సమాధానం ఇచ్చింది. దీంతో మన విద్యార్థులకు మంచి భోజనం పెట్టాలని అనడం తో ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పైన ఆ టీచర్ దురుసుగా మాట్లాడింది. దురుసుగా మాట్లాడిన టీచర్ పై ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఉన్నతాధికారులు దృష్టికి తీసుకొని వెళ్లి చర్యలు తీసుకోవలన్నారు. అనంతరం క్లాస్ రూమ్ లో విద్యార్థులతో మాట్లాడి టీచర్లు రెగ్యులర్ గా వస్తున్నారా, చదువు ఎలా చెపుతున్నారో అడిగి తెలుసుకున్నారు..పలు సమస్యలు ఉన్నాయని విద్యార్థులు ఉపాధ్యాయులు తెలుపగా, సొంత నిధులతో వాటి మరమ్మతులు చేయించాలని, స్థానిక నాయకులకు బీర్ల అయిలయ్య తెలిపారు.





## తెలంగాణ జాగృతి కల్వకుంట్ల కవిత పార్టీలో విద్యార్థి విభాగం కాట్ రాజ్ రోహన్ ఆధ్వర్యంలో 150 మంది చేరిక

హైదరాబాద్ బీ జూన్ 28(వాయిస్ టుడే): హైదరాబాద్ బంజారా హిల్స్ లోని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నివాసంలో విద్యార్థి విభాగం కాట్ రాజ్ రోహన్ ఆధ్వర్యంలో 150 మంది పార్టీ లో చేరారు. పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వారికి పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత విద్యలో రానిస్తూ విద్యార్థి దశ నుండే రాజకీయ రంగాలలోకి రావాలని పిలుపునిచ్చారు. రాబోయే తరానికి యువతకు రాజకీయ భవిష్యత్తు ఉంటుందని అన్నారు.

ఈ సందర్భంగా కాటరాజ్ రోహిత్ మాట్లాడుతూ ఇప్పటి వరకు విద్యార్థులకు అనేక సమస్య విషయంలో ముందుండి పోరాడి సాధించామని, ఇక ముందు మరింత బాధ్యతతో చదువువులలో రాణించాలని వారి విద్యా సంస్థలలో సమస్యల పట్ల అవగాహన తో ముందుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రోహిత్ తో పాటు విగ్నేష్, కోయిల కొండ గోవర్ధన్,వైభవ్, ప్రణయ యాదవ్, కార్తీక్, విపున్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ విద్యా సంస్థలలో ఉచిత విద్యా హక్కు చట్టం అమలు చేయాలి

### - అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షులు పాలకుర్తి విజయ్ కుమార్



వరంగల్ / నర్సంపేట (వాయిస్ టుడే) జూన్ 28: ప్రయివేట్ విద్య సంస్థ లలో ఉచిత విద్య హక్కు చట్టాన్ని అమలు చేయాలని అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు పాలకుర్తి విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. శనివారం నర్సంపేట పట్టణంలోని తన కార్యాలయంలో ఓ పత్రిక ప్రకటన ద్వారా అయన మాట్లాడుతూ నిరుపేద విద్యార్థులకు 25% విద్యను అందించాలని ప్రవేట్ విద్యాసంస్థల్లో ఉచిత విద్య హక్కు చట్టాన్ని వరంగల్ జిల్లా కలెక్టర్ జిల్లా మెజిస్ట్రేట్ అయిన సత్య శారదా ప్రత్యేక చొరవ తీసుకొని ప్రైవేటు విద్యాసంస్థల్లో ఉచిత విద్య హక్కు చట్టాన్ని పేద విద్యార్థులకు 25% విద్యను అందించే విధంగా అమలు పరచాలని అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ మరియు వరంగల్ జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటర్ కమిటీ మెంబర్ పాలకుర్తి విజయ్ కుమార్ విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము విద్యాశాఖ నిబంధనలను పట్టించుకోకుండా ఉచిత విద్య హక్కు చట్టాన్ని తుంగలో తొక్కే విధంగా తెలంగాణ ప్రభుత్వం వ్యవహరిస్తుందనీ,తెలంగాణ రాష్ట్రంలో ప్రవేట్ పాఠశాలల యజమాన్య సంఘాలు విద్యాహక్కు చట్టాన్ని చట్ట ప్రకారం అర్హత గల నిరుపేద విద్యార్థులకు 25% ఉచితంగా విద్యను అందించాలని అన్నీ ప్రయివేట్ పాఠశాల లకు ఆదేశాలు ఇవ్వాలని ప్రభుత్వ న్ని డిమాండ్ చేస్తూ ప్రతి ప్రవేట్ పాఠశాలల్లో ఉచిత విద్య హక్కు చట్టాన్ని పగడ్బందీగా అమలు పరచాలని, విద్యాసంస్థలలో అధిక శాతం ఫీజులు పెంచుతూ పేద విద్యార్థులకు విద్యకు దూరం చేస్తున్నారని, ఉచిత విద్య హక్కు చట్టం పగడ్బందీగా అమ్ములు పరిచి నిరుపేద విద్యార్థులకు 25 శాతం విద్యను అందించాలని పాలకుర్తి విజయ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## కాజీపేటలో వడ్డీ వ్యాపారి హత్య

### హత్యచేసి పరారైన రైల్వే ఉద్యోగి..

### కేసు నమోదు చేసిన పోలీసులు



వాయిస్ టుడే, కాజీపేట: అప్పు ఇచ్చిన పాపానికి తిరిగి డబ్బులను అడుగుతున్నాడని వడ్డీ వ్యాపారిని కత్తితో పొడిచి హత్య చేసిన ఘటన శుక్రవారం అర్ధరాత్రి కాజీపేట ఈఎల్ఎస్ కాలనీలో చోటు చేసుకుంది. కాజీపేట పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వరంగల్ గిర్మాజీపేటకు చెందిన త్రిపురాది నవీన్ కుమార్ (52) వడ్డీ వ్యాపారం చేస్తుంటాడు. కొంతకాలంగా కాజీపేటలో రైల్వే ఉద్యోగులకు, వ్యాపారస్తులకు డబ్బులు వడ్డీకిస్తూ తిరిగి తీసుకునేవాడని.. ఇదే క్రమంలో కాజీపేట ఈఎల్ఎస్ రైల్వే కాలనీకి చెందిన రైల్వే ఉద్యోగి గడ్డం ప్రవీణ్ కుమార్ కు 40వేల రూపాయలు అప్పుగా ఇచ్చాడు. కొంతకాలంగా నవీన్ కుమార్ తిరిగి డబ్బులు చెల్లించాలని ప్రవీణ్ కుమార్ ను అడిగినప్పటికీ డబ్బులు చెల్లించకపోవడంతో అట్టి డబ్బుల కొరకు మృతుడు నవీన్ కుమార్ శుక్రవారం ఉదయం 10 గంటలకు తన ద్విచక్ర వాహనంపై కాజీపేటకు వెళ్తున్నానని కుటుంబ సభ్యులకు చెప్పి కాజీపేటకు వచ్చాడు. నవీన్ కుమార్ ఉదయం నుండి రాత్రి వరకు ఇంటికి వెళ్లకపోతే మృతిని భార్య త్రిపురాది మాధవి నవీన్ కుమార్ అప్పు ఇచ్చే విషయాల గురించి తెలిసిన స్నేహితుడైన చెనుమల్ల సతీష్ ని వెంట తీసుకొని భర్త ఆచూకీ కొరకు వెతుక్కుంటూ రాత్రి 11:30 నిమిషాల సమయంలో గడ్డం ప్రవీణ్ కుమార్ ఉండే రైల్వే క్వార్టర్స్ కి ఫ్లాట్ నెంబర్ 583 / 4 వెళ్లి చూడగా మృతుడు నవీన్ కుమార్ తలకు బలమైన గాయమై, కుడి కన్ను బొమ్మపై ఎడమ చేయి పై కత్తితో పొడిచిన గాయాలతో మృతి చెంది ఉన్నాడు. మృతుడి భార్య మాధవి ఇచ్చిన దరఖాస్తు మేరకు కాజీపేట ఎస్సై నవీన్ కుమార్ కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎంజిఎం మార్చురికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడు ప్రవీణ్ కుమార్ పరారీలో ఉన్నట్టు సమాచారం.




## నిషేధిత మత్తు పదార్థాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు

హుజురాబాద్ జూన్ 28 (వాయిస్ టుడే): హుజురాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం రోజున ప్రిన్సిపాల్ శ్రీ.వి.ఆంజనేయరావు ముఖ్య అతిథిగా శ్రీ.పి.బి కిరణ్ కుమార్ సీనియర్ సివిల్ జడ్జి హుజురాబాద్ ని,అతిధులుగా శ్రీ. వై.అరుణ్ కుమార్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు, శ్రీ.వై.రమేష్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి లను ఆహ్వానించి,విద్యార్థిని విద్యార్థులకు నిషేధిత మత్తు పదార్థాల పట్ల అవగాహన సదస్సు ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పి. బి.కిరణ్ కుమార్ గారు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్యార్థుల వయస్సు అన్నింటికి ఆకర్షితులై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు,యువత మీరు ఎంతో భవిష్యత్ ఉన్నవారు కావున మంచి విద్యను అభ్యసించి మీ తల్లి తండ్రులకు ,దేశానికి ఉపయోగపడాలని సూచించారు. వై.అరుణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు మీరు డ్రైవింగ్ లైసెన్స్ లేనిదే ద్విచక్రవాహనాలు నడుపరాదు,అతివేగంతో ప్రయాణాలు చేసి ప్రమాదాలకు గురికావద్దు, ప్రతీ ఒక్కరూ కూడా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ,గంజాయి వంటి మత్తు పదార్థాల జోలికి వెళ్లకుండా ,తోటి వారికి సహాయపడుతూ,సమాజ సేవలో భాగస్వాములు కావాలని చెప్పారు. కళాశాల ప్రిన్సిపాల్ వి.ఆంజనేయరావు మాట్లాడుతూ చిన్న వయస్సులో ఉన్న మీకు ఎంతో భవిష్యత్ ఉంది కావున,క్రమం తప్పకుండా కళాశాలకు వచ్చి,దురలవాట్లకు దూరంగా ఉండి మీ తల్లిదండ్రులకు,కళాశాలకు మంచి పేరు తేవాలని భవిష్యత్ ఉన్నత చదువుల గురించి ఆలోచనాత్మక సందేశాన్ని విద్యార్థులకు ఇచ్చారు. ఈ కార్యక్రమం లో కళాశాల సీనియర్ అధ్యాపకులు తులసీ దాసు,విజేందర్ రెడ్డి,బండి.రాజశేఖర్,సుహాసిని మేడం,విద్యార్థిని విద్యార్థులు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

### సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన శంఖుస్థాపన చేసిన

### ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ,

### సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

కరీంనగర్, జూన్ 28(వాయిస్ టుడే): బైపాస్ రోడ్డులోని స్పోర్ట్స్ స్కూల్ వద్ద దాదాపు ఇరవై సంవత్సరాల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వంలో జర్నలిస్టులకు దాదాపు అయిదు ఎకరాలలో ఇండ్ల స్థలాలు మంజూరు చేశామని మళ్లీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలోనే నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.పదిలక్షలు సుడా నిధులతో సిసి రోడ్డు నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని మల్కాపూర్ శివారులో జర్నలిస్టులకు కేటాయించిన స్థలాన్ని కూడా అభివృద్ధి చేస్తామని అక్కడ సమస్యలేమైనా ఉంటే సంభందిత మంత్రుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని అన్నారు.

## అనాథ విద్యార్థినులను తీర్థ యాత్రలకు పంపిన భీష్మరాజ్ ఫౌండేషన్

### 'పేట'లో బస్సును ప్రారంభించిన ఆర్టీసీ డీఎం లావణ్య

### భీష్మరాజ్ ఫౌండేషన్ సేవలను కొనియాడిన డీఎం

### సేవా రంగాల్లో ముందంజ

### ఫౌండేషన్ సభ్యులు




నారాయణపేట, వాయిస్ టుడే: సాంఘిక మహిళా శిశు సంక్షేమ వసతి గృహానికి చెందిన అనాథ విద్యార్థినులను, సిబ్బందిని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి సహకారంతో నారాయణపేట ఆర్టీసీ డిపోకు చెందిన బస్సులో సంబంధిత అధికారులు తీర్థ యాత్రకు తీసుకెళ్లారు. తీర్థ యాత్రకు సంబంధించిన బస్సును శనివారం ఉదయం నారాయణపేట బారంబాయిలోని సాంఘిక మహిళా శిశు సంక్షేమ వసతి గృహం వద్ద భీష్మరాజ్ ఫౌండేషన్ సభ్యులతో కలిసి నారాయణపేట ఆర్టీసీ డిపో మేనేజర్ లావణ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నారాయణపేటలో ఉన్న సాంఘిక మహిళా శిశు సంక్షేమ వసతి గృహానికి చెందిన అనాథ విద్యార్థినులను భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి ఆర్థిక సహకారంతో వారిని తీర్థ యాత్రకు తీసుకెళ్లడం అభినందనీయమని అన్నారు. భీష్మరాజ్ ఫౌండేషన్ చేపడు తున్న సామాజిక సేవా కార్యక్రమాలను మరింతగా విస్తరించి ప్రజల ఆదరాభిమానాలు చూరగొనాలని సూచించారు.

**సేవా కార్యక్రమాల్లో ముందంజ**

అందరి మాదిరిగానే అనాథ విద్యార్థినులకు కూడా అన్ని ప్రదేశాలు, తీర్థ యాత్రలకు వెళ్లాలని ఉంటుందని, వసతి గృహం నిర్వాహకుల విజ్ఞప్తి మేరకు ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రాజ్ కుమార్ రెడ్డి చర్యలు చేపట్టి వారిని తీర్థ యాత్రకు పంపించడం జరిగిందని ఫౌండేషన్ సభ్యులు పేర్కొన్నారు. దీంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో తమ ఫౌండేషన్ ముందుకు సాగుతుందని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది శ్రీధర్, సురేష్, హన్మంతు, ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, మధుసూదన్ రెడ్డి, శివరాజ్, సుదర్శన్ రెడ్డి, హన్మంతు ముదిరాజ్, మిస్కిన్ సంతోష్, వెంకటరావు, వై.సంతోష్, అశోక్, నందుకుమార్, చామకూర నగేష్, కృష్ణ యాదవ్, మన్నె గోపాల్, శ్రీనివాస్, సాంఘిక మహిళా శిశు సంక్షేమ వసతి గృహం అధికారులు, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

# టిటిపిఓసి- 2025లో పాల్గొన్న ప్రెప్ ఇన్స్టా

## విద్యా వ్యవస్థ మరియు పరిశ్రమల మధ్య అనుసంధానానికి వ్యూహాత్మక దిశ



వరంగల్ ( వాయిస్ టుడే ) జూన్ 28: భారతదేశంలోని ప్రముఖ ప్లేస్‌మెంట్ ప్రిపరేషన్ మరియు నైపుణ్యాభివృద్ధి వేదిక అయిన ప్రెప్‌ఇన్స్టా, జూన్ 6 మరియు 7 తేదీల్లో హైదరాబాద్ షాద్ నగర్ లోని పద్మజా పామ్ గ్రూప్ రిసార్ట్‌లో జరిగిన కెరీర్ నెక్సస్ –2025 కార్యక్రమనికి హాజరైనది. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్స్ కన్సోర్షియం (టిటిపిఓసి) ఏర్పాటు చేయడం జరిగింది.

రెండు రోజుల పాటు సాగిన ఈ సదస్సు విద్యా సంస్థలు మరియు కార్పొరేట్ నియామకదారుల మధ్య సహకారాన్ని బలోపేతం చేయడానికి ప్రధాన వేదికగా నిలిచింది. దేశవ్యాప్తంగా వందలాదిమంది టీపీఓలు, హెచ్ఆర్ అధిపతులు, ఎడ్టెక్ నేతలు మరియు పాలసీ మేకర్లు పాల్గొని, క్యాంపస్ ప్లేస్‌మెంట్లు మరియు నైపుణ్యాభివృద్ధి భవిష్యత్తును పునర్నిర్వచించాలనే లక్ష్యంతో చర్చించారు. ఈ చర్చల కేంద్రబిందువుగా, విద్యా శిక్షణ మరియు పరిశ్రమ అవసరాల మధ్య పెరుగుతున్న అంతరాన్ని పరిగణించడమే జరిగింది. దీన్ని ప్రెప్‌ఇన్స్టా తన సాంకేతిక ఆధారిత, ఫలితాల కేంద్రిత పరిష్కారాల ద్వారా ఎప్పటినుంచో పరిష్కరించే పనిలో ఉంది. ప్రెప్‌ఇన్స్టా సీనియర్ డైరెక్టర్ మనీష్ అగర్వాల్ మాట్లాడుతూ, "భారతదేశంలో ప్లేస్‌మెంట్ లాండ్‌స్కేప్ వేగంగా మారుతోంది. ప్రతి సంవత్సరం లక్షలాది మంది గ్రాడ్యుయేట్లు తయారవుతున్నా, పరిశ్రమ ప్రమాణాలకు అనుగుణంగా ఉద్యోగానికి సిద్ధంగా ఉండే వారి శాతం చాలా తక్కువగా ఉంది. ఈ అంతరాన్ని తగ్గించాలంటే, టిపిఓ లు మరియు కంపెనీ హెచ్ఆర్ లు కలిసి పని చేయాలి. శిక్షణ, అంచనా, నియామకం అన్నీ ఒకే వేదికపై కలిసేలా ప్లాట్‌ఫారాలు నిర్మించాలి. ఇది విద్యార్థుల విజయాన్ని పటిష్టంగా మద్దతిచ్చే ప్లేస్‌మెంట్ పద్ధతుల తరం కావాలి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో చర్చించిన ముఖ్య సమస్యలు ఈ విధంగా ఉన్నాయి. క్యాంపస్ శిక్షణలో ప్రమాణాల లోపం, పాత విధానాల ఆధారంగా ప్లేస్‌మెంట్ ట్రాకింగ్, టీపీఓ లు మరియు నియామకదారుల మధ్య తక్కువ కమ్యూనికేషన్, టియర్ 2 టియర్ 3 కాలేజీలలో తక్కువ ప్లేస్‌మెంట్ శాతం వంటివి ఉన్నాయి. ఈ సమస్యల పరిష్కారానికి, ప్రెప్‌ఇన్స్టా సహకారాత్మక, డేటా ఆధారిత దృక్పథాన్ని ప్రతిపాదించింది. దీని ద్వారా కాలేజీలు పటిష్టమైన డేటా, స్కేలబుల్ టూల్స్, మరియు బలమైన రిక్రూటర్ నెట్‌వర్క్‌ను పొందగలుగుతాయి. "ప్రెప్‌ఇన్స్టాలో, లక్ష్యం ఏమిటంటే విద్యార్థి ఏ కాలేజ్‌లో చదువుతున్నా, అతనికి సరైన శిక్షణ, మార్గనిర్దేశం మరియు ఉద్యోగ అవకాశాలు అందాలి. టిటిపీఓసి వంటి ఈవెంట్‌లు విద్యా వ్యవస్థతో కలసి భవిష్యత్ కోసం సమగ్ర పరిష్కారాలను రూపకల్పన చేసే అవకాశాలు కల్పిస్తాయి" అని మానిష్ అగర్వాల్ తెలిపారు. ఈ దిశగా, ప్రెప్‌ఇన్స్టా భారత దేశవ్యాప్తంగా ఉన్న కాలేజీల టిపిఓలు మరియు మేనేజ్‌మెంట్‌లను 2025 ప్లేస్‌మెంట్ సీజన్ కోసం వ్యూహాత్మక భాగస్వామ్యాలను అన్వేషించమని ఆహ్వానిస్తోంది. ప్రెప్‌ఇన్స్టా రూపొందించిన బి2ఐ సాస్ ప్లాట్‌ఫారమ్ 'ఆప్టిమస్' ఇప్పటికే 250కి పైగా విద్యాసంస్థలకు మద్దతు ఇస్తోంది. శిక్షణ, అంచనా మరియు ప్రిపరేషన్ ట్రాకింగ్‌ను సమర్థంగా నిర్వహిస్తోంది. 2017లో స్థాపితమైన ప్రెప్‌ఇన్స్టా, నైపుణ్యాల అభివృద్ధి మరియు ప్లేస్‌మెంట్ కోసం విశ్వసనీయ వేదికగా ఎదిగింది. ఇందులో 200కి పైగా ఇండస్ట్రీ–అలైన్డ్ కోర్సులు ఉన్న ప్రైమ్ సబ్‌స్క్రిప్షన్ ఉంది. ఇందులో జనరేటివ్ ఏ ఐ, మెషీన్ లెర్నింగ్, క్లౌడ్ కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీ, డేటా సైన్స్ వంటి హై–డిమాండ్ రంగాలలో శిక్షణ అందించబడుతుంది. ప్రెప్‌ఇన్స్టా అభ్యసనాన్ని ఉపాధికి అనుసంధానం చేసే లక్ష్యంతో ముందుకెళ్తోంది. నైపుణ్యాధారిత, ఉపాధి–సిద్ధమైన భారత్ కోసం మద్దతుగా నిలుస్తోందని తెలిపారు.




## బాలుర సంక్షేమ వసతి గృహంలో వైద్య శిబిరం

జమ్మికుంట జూన్ 28 (వాయిస్ టుడే): వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని జమ్మికుంట మున్సిపల్ లో గల బాలుర సంక్షేమ వసతి గృహం లో డాక్టర్ చందన ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించడం జరిగినది. ఈ వైద్య శిబిరంలో దగ్గు, జలుబు వంటి చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్న 18 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహంలోని బాలురకు డాక్టర్ చందన మరియు హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగీ, చికెన్ గున్య, మెదడువాపు, టైఫా యిడు, జాండిస్ మొదలగు వ్యాధులు వ్యాపించు విధానం, వ్యాధుల లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలను, చేతుల పరిశుభ్రత గురించి మరియు హ్యాండ్ వాష్ చేసే పద్ధతులు గురించి చెప్పినారు. బయటి తిను బండారాల జోలికి వెళ్ళవద్దని కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలని సూచించినారు. ఈ కార్యక్రమములో డాక్టర్ చందన, హెల్త్ ఎడ్యుకేటరు మోహన్ రెడ్డి, సూపర్ వైజర్ రత్నకుమారి, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ప్రవీణ్, హెల్త్ అసిస్టెంట్ నరేందర్,ఏఎన్ఎం సాజిదా పర్వీన్ ఆశా కార్యకర్త లక్ష్మి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కండువా కప్పుకున్న మాజీ సర్పంచ్

### పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి జూన్ 28 బిఆర్ఎస్ పార్టీకి చెందిన మల్కాపూర్ మాజీ సర్పంచ్ కోరేపు నరేష్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలతో పాటు చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరినట్లు కోరేపు నరేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బోయినిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి మండల నాయకులు కొలుపుల ప్రవీణ్ ఉన్నారు.



## విద్యార్థులు విజ్ఞానశాస్త్రంపై ఆసక్తి పెంచుకోవాలి

### మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ

మానకొండుర్,జూన్ 28(వాయిస్ టుడే): విద్యార్థులు విజ్ఞానశాస్త్రం పై ఆసక్తి పెంచుకోవాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మానకొండూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జిల్లా పరిషత్ హైస్కూల్ లో కంప్యూటర్ ల్యాబ్ ను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయి నుండి సైన్స్ పట్ల మక్కువ పెంచుకుని భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. మారుతున్న సమాజానికి అనుగుణంగా విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగాలలో అభిరుచిని పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, మానకొండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, పార్టీ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్రి ఓదెలు యాదవ్, పార్టీ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, తిరుమల్ రెడ్డి, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, బండి మల్లేశం, రామిడి తిరుపతి, బోళ్ల మురళీధర్, సాయిరి దేవయ్య, గొల్లెన కొమురయ్య, మాతంగి సహదేవ్,కోంద్ర సురేష్, కనకం రాకేష్ , కనకం కుమార్ పాల్గొన్నారు.

# పీవీ నర్సింహారావు యొక్క నిజాయితీ, నిబద్ధత గల నాయకత్వం అందరికీ ఆదర్శం



ఇల్లందకుంట జూన్ 28 (వాయిస్ టుడే): పీవీ నర్సింహారావు జయంతి సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ఆదేశాల మేరకు ఇల్లందకుంట మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో పీవీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పెద్ది కుమార్ మాట్లాడుతూ పీవీ రాష్ట్రానికి, దేశానికి చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు.

ఎమ్మెల్యేగా, మంత్రిగా, ఎంపీ గా, కేంద్ర మంత్రిగా, ప్రధాన మంత్రిగా అనేక పదవులు చేపట్టి ఆ పదవులకే వన్నె తెచ్చిన మహా నాయకుడు పీవీ నరసింహరావు అని తెలిపారు. పి.వి. నరసింహారావు 2024 ఫిబ్రవరి 9న భారతరత్న పురస్కారం పొందిన గొప్ప నాయకుడని గుర్తు చేసుకున్నారు. నిజాయితీ, నిబద్ధత, క్రమశిక్షణ, పట్టుదల, నాయకత్వ పటిమతో అనేక విజయాలు సాధించారని, అందరికీ ఆయన జీవితం ఆదర్శనీయమని కొనియాడారు. పీవీ ముఖ్యమంత్రి గా అనేక సంస్కరణలు తీసుకొచ్చారని, ముఖ్యంగా భూ సంస్కరణలు అమలు చేసిన ఘనత ఆయనదే అని అన్నారు.

పీవీ ప్రధానమంత్రిగా ఉన్న కాలంలో భారత రాజకీయ, ఆర్థిక, సామాజిక వ్యవస్థలలో ఎన్నో గొప్ప మలుపులు, పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఎన్నో అవినీతి ఆరోపణలు ప్రభుత్వాన్నీ, పీవీని చుట్టుముట్టాయి. దివాలా తీసే స్థాయికి చేరుకున్న ఆర్థికవ్యవస్థకు పునరుజ్జీవం కల్పించేందుకు, సంస్కరణలకు బీజం వేసాడు. తన ఆర్థికమంత్రి, మన్మోహన్ సింగ్ కీ పూర్తి స్వేచ్ఛనిచ్చి, సంస్కరణలకు ఊతమిచ్చాడు. ఆ సంస్కరణల పర్యవసానమే, ఆ తరువాతి కాలంలో భారత ఆర్థిక వ్యవస్థ సాధించిన అద్భుతమైన అభివృద్ధి. అందుకే పీవీని ఆర్థిక సంస్కరణల పితామహుడిగా పేర్కొంటారు. ఆ మహా నాయకుని జీవితం ప్రతీ ఒక్కరు అధ్యయనం చేసి, ఆ గొప్ప స్ఫూర్తితో ముందుకు సాగితే అనేక విజయాలు సాధించవచ్చని అన్నారు. ఆయన ఆలోచనలు, ఆశయాలను ఆచరణలో పెట్టేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట రామాలయ చైర్మన్ రామారావు, కనుమల్ల సంపత్, ఎక్కేటిసంజీవరెడ్డి, అన్నం ప్రవీణ్, పెద్ది శివకుమార్, గూడెపు ఓదెలు, మారేపల్లి ప్రశాంత్, గంగారం మహేష్, ధర్మకర్తలు గొడిశాలపరమేశ్వర్, గోలి కిరణ్, గ్రామ శాఖ అధ్యక్షులు బండి మల్లయ్య, మ్యాడదా తిరుపతిరెడ్డి, మరి వీరారెడ్డి, బుర్ర రమేష్ , బీనవేణి మహిపాల్ యాదవ్, ఆరేరమేష్ రెడ్డి పిట్టల సతీష్, రెడ్డి సారంగం,ఆకునపల్లి వెంకటేష్, జిల్లా జలంధర్ రెడ్డి, భోగం పృథ్వీరాజ్, కంగాటి శ్రీనివాస్ రెడ్డి, తాడెం దిలీప్, మారేపల్లి వంశీ, పెద్ది అభిలాష్, మంకు ఐలయ్య, ఉప్పుల ఆయిల్ రెడ్డి, మారేపల్లి రమేష్, కొత్తూరు రాజేందర్, వేముల తిరుపతి, జక్కు కుమారస్వామి, మోత్కూరు శ్రీనివాస్, తాళ్లపల్లి వెంకటేష్, తట్ల కుమార్,పవన్ తదితరులు పాల్గొన్నారు.



## పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా పి వి నరసింహారావు జయంతి వేడుకలు

జమ్మికుంట జూన్ 28 (వాయిస్ టుడే): మాజీ ప్రధాని, స్వర్గీయ పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలో ఆయన జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చిన దేశిని కోటి మాట్లాడుతూ మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహారావు జయంతి వేడుకలను జమ్మికుంట పట్టణంలో ఘనంగా నిర్వహించడం చాలా సంతోషంగా ఉంది అని, మన ప్రాంతానికి చెందిన వ్యక్తి ప్రధానమంత్రి అయి దేశ ఆర్థిక వ్యవస్థను చక్కబెట్టి ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చి దేశ అభివృద్ధి చేసి, 13 భాషలు స్పష్టంగా మాట్లాడే ఏకైక వ్యక్తి మన మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహారావు అని అన్నారు. తన ఆశయ సాధనకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు మారపల్లి బిక్షపతి, పిట్టల శ్వేత రమేష్, శ్రీపతి నరేష్, మార్కెట్ డైరెక్టర్ గడ్డం దీక్షిత్, దేవస్థాన డైరెక్టర్ మద్రి రామిరెడ్డి, మాజీ ఏ ఎం సి డైరెక్టర్ ఎండి సలీం పాషా, మహిళా కాంగ్రెస్ నాయకులు తోట స్వప్న,పిడుగు భాగ్యలక్ష్మి, పూదరి రేణుక శివకుమార్ గౌడ్, మైస మహేందర్,ముద్దమల్ల రవి, పంజాల అజయ్, శ్రీ పాల్, కిరణ్, శ్రీను, ప్రవీణ్, రాజు, సురేష్ మరియు కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు



## వేగవంతంగా పేదలకు ఆర్థిక చేయూత, కాంగ్రెస్ లక్ష్యం

### మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

మానకొండూర్, జూన్ 28(వాయిస్ టుడే): పేదలను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సహాయాలు అందించే ప్రక్రియను మరింత వేగవంతం చేశామని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చెప్పారు. ఆయన మానకొండూర్ మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఇప్పటి వరకు 16 విడుతల్లో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశామని, మానకొండూర్ మండలానికి ఇప్పటి వరకు 1324 మందికి 3.45 కోట్ల రూపాయల మేరకు ఆర్థిక సహాయం అందించామని చెప్పారు. కాగా, 16వ విడతలో ఇప్పుడు మండలానికి చెందిన 151 మందికి 43లక్షల 49 వేల రూపాయలు మంజూరు కాగా, చెక్కుల రూపంలో లబ్ధిదారులకు అందించినట్టు ఆయన వివరించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వకాలంలో సీఎంఆర్ఎఫ్ కింద ఆర్థిక సహాయాలు మంజూరు కావడానికి చాలా కాలం పట్టేదని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టి ఆర్థిక సహాయాలు అందించే ప్రక్రియ వేగవంతం చేశామని ఆయన వివరించారు. ప్రజలు సదుపాయాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో మండల అభివృద్ధి అధికారి వరలక్ష్మి, మానకొండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్రి ఓదెలు యాదవ్, పార్టీ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, రామిడి తిరుమల్ రెడ్డి, కోంద్ర సురేశ్, బుర్ర శ్రీకాంత్, రామిడి శ్రీనివాస్ రెడ్డి, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, బండి మల్లేశం,కనకం కుమార్, ఎండీ ఇర్ఫాన్, సాయిరి దేవయ్య, గుడాల మహేందర్, మడుపు ప్రేమ్ కుమార్, బాబురావు, చిరంజీవి, బొంగోని సునిల్ గౌడ్,తాళ్లపల్లి నరేశ్, బాకారపు రమేశ్ పాల్గొన్నారు.



## ఆల్ ఇండియా జూనియర్ చెస్ పోటీల పోస్టర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్

కరీంనగర్, జూన్ 28(వాయిస్ టుడే): కరీంనగర్ వేదికగా జీనియస్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో జూలై 12, 13 తేదీల్లో జరుగనున్న 3వ ఆల్ ఇండియా జూనియర్ చెస్ పోటీలకు సంబంధించిన పోస్టర్ ను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించి మాట్లాడారు చిన్నారుల మేదస్సు కు పదను పెట్టే క్రీడ చదరంగం అని అన్నారు. చెస్ క్రీడల్లో రాణించిన విద్యార్థులు అన్ని రంగాల్లో రాణిస్తారని అన్నారు. కరీంనగర్ లో జరగనున్న ఆల్ ఇండియా పోటీలను అట్టహాసంగా నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు. మూడవ సారి ఆల్ ఇండియా చెస్ పోటీలను నిర్వహిస్తున్నట్లు ఈ సందర్భంగా కలెక్టర్ కు జీనియస్ చెస్ అకాడమీ కోచ్, డైరెక్టర్ కంకటి అనూప్ కుమార్ వివరించారు. పోటీలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని పోటీలను స్విస్ లీగ్ పద్ధతిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జీనియస్ చెస్ అకాడమీ వ్యవస్థాపకులు కంకటి కనకయ్య, జిల్లా క్రీడా శాఖ అధికారి శ్రీనివాస్ గౌడ్, ఉద్యోగుల సంఘం అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, రాజిరెడ్డి కాళీ చరణ్, భరద్వాజ్, సాగర్ పాల్గొన్నారు.




## దేశాన్ని ఆర్థిక కష్టాల నుండి గట్టెక్కించిన మేధావి మాజీ ప్రధాని పీవీ నరసింహారావు

### ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ

కరీంనగర్, జూన్ 28(వాయిస్ టుడే): మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా కరీంనగర్ డిటిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మానకొండూరు ఎమ్మెల్యే జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ కవ్వం పల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ నగర్ కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్,రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన చైర్మన్ మడుపుమోహన్ పీవీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ బహుభాషా కోవిదునిగా, ఆర్థిక సంస్కరణల రూపకర్తగా, ఈ దేశ ప్రధానిగా ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చి ఆర్థిక కష్టాలలో కూరుకుపోయిన ఈ దేశాన్ని అభివృద్ధి వైపు నడిపించేలా ప్రణాళికల రూపొందించి ముందుచూపుతో పివి నరసింహారావు వేసిన పునాదులతో నేడు ఈ దేశం అభివృద్ధి పథంలో నడుస్తుందని,అంతటి మహా గొప్ప నేత మన కరీంనగర్ జిల్లా బిడ్డ కావడం మనందరికీ గర్వకారణం అని భావితరాలకు మార్గదర్శకులుగా చరిత్రలో నిలిచిపోయిన పీవీ నరసింహారావును స్ఫూర్తిగా తీసుకొని వారు కన్న కలలను సాకారం చేయడానికి కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు బానోతు శ్రావణ్ నాయక్, మడుపు మోహన్, ఆకుల ఉదయ్, సలీముద్దీన్, చర్ల పద్మ, దన్ను సింగ్,బొబ్బిలి విక్టర్, నెల్లి నరేష్, మునిగంటిఅనిల్, పెద్ది గారి తిరుపతి, సయ్యద్ జమాలుద్దీన్, కుర్రపోచయ్య, తోట అంజయ్య, షబానా మహమ్మద్ అనీఫ్, కంకణాల అనిల్ కుమార్ గుప్తా, మాదాసు శ్రీనివాస్,మూల జైపాల్, జొన్నలరమేష్ శ్రీరాముల రమేష్, కూన దామోదర్,సుదర్శన్ కొలగాని అనిల్, అందే శంకర్, తీట్లఈశ్వరి మొరంపల్లి రమణారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.



## పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు సన్మానం

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి జూన్ 28 : బోయినపల్లి మండలంలోని మల్లాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గత విద్యా సంవత్సరం లో జరిగిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో నూటికి నూరుపాళ్ళు ఫలితం సాధించిన విద్యార్థులను అలాగే ప్రధానోపాధ్యాయుడు రామారావు ఉపాధ్యాయులను జ్ఞాపకతో మెడల్స్ తో చంద్ర ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనం గా సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో చంద్ర ఎడ్యుకేషన్ సొసైటీ చైర్మన్ చెన్న మాధవుని రామరాజు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అత్యంత నిష్ణాతులైన ఉపాధ్యాయులచే విద్య బోధన చేయడం వల్లనే నూటికి నూరుపాళ్ళు ఫలితం సాధించడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి భావి జీవితం ఉజ్వలంగా తీర్చిదిద్దుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామరాజు సతీమణి లక్ష్మి, విశ్రాంత ఉపాధ్యాయుడు డి శ్రీహరి, పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కే రామారావు, ఉపాధ్యాయులు జి. శ్రీనివాస్,వి.చంద్రం,ఏం, ఎం శ్రీనివాస్, ఆర్. జీవన్ సాయి,వి. గంగ, జె. విజయ మరియు విద్యాభిమని ద్వితీయ చంద్ విద్యాభిమానులు పాల్గొన్నారు



## డివిజన్ల పునర్విభజనలో పార్టీల కుమ్మక్కు ఎంఐఎంకు అనుకూలంగా కుట్ర

### మాజీ మేయర్ సునీల్ రావు

కరీంనగర్, జూన్ 28(వాయిస్ టుడే): కరీంనగర్ నగరపాలక సంస్థ డివిజన్ల పునర్విభజనలో అధికారులు ఒత్తిళ్ళకు లోనయ్యారని స్పష్టంగా తెలుస్తుంది అని మాజీ మేయర్ సునీల్ రావు అన్నారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దాదాపు 16 డివిజన్లను ఎంఐఎంకు అనుకూలంగా చేయడంలో ఎవరి కుట్ర ఉందో బహిర్గతం చేయాలని, 66 డివిజన్లు మున్సిపల్ పరిదిలో ఉంటే దాదాపు 16 డివిజన్లు ఎంఐఎం ప్రభావిత డివిజన్లుగా మార్చడంలో చాలా కుట్ర దాగిఉంది అన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం మూడు పార్టీలు ఆడుతున్న డ్రామాలను ప్రజలు గమనించాలే. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు చేస్తున్న కుట్రలను కచ్చితంగా ప్రతి గడప గడపకు తీసుకెళ్తాం. వచ్చే ఎన్నికల్లో ఈ పార్టీల వైఖరిని ఎండ గుడుతాం. కరీంనగర్ ప్రజలను దయచేసి కోరుతున్నా. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలు కరీంనగర్ భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికలు. ఎస్సీ వర్గాలకు కూడ అన్యాయం చేసే కుట్ర చేశారు. ప్రతి పౌరుడు ఆ పార్టీలు చేసే కుట్రలను తిప్పికొట్టాలని పిలుపునిస్తున్నాం అన్నారు. ఈ మీడియా సమావేశంలో బీజేపి పార్టీ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిజెపిని అడ్డుకోవడానికి మూడు పార్టీలు ఒకటయ్యాయి

**మున్సిపల్ కార్పొరేషన్ ముసాయిదా, హద్దుల మార్పులు చేర్పులు వారికి అనుకూలంగా మార్చుకున్నారు.**

**బిజెపి పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు**



కరీంనగర్, జూన్ 28(వాయిస్ టుడే): జరగబోయే కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల కోసం కాంగ్రెస్, బిఆర్ఎస్ , ఎంఐఎం పార్టీలు ఒకటయ్యాయని, లోపాయి కారి ఒప్పందాలతో వ్యవహారాలు చేస్తున్నారని ,నగర ప్రజానీకమంతా ఈ విషయంలో ఆలోచించాలని బిజెపి పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు అన్నారు. కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ కరీంనగర్ లో బిజెపి కున్న విశేష ప్రజాదరణ నేడు కాంగ్రెస్, బి ఆర్ ఎస్ , ఎంఐఎంలకు మింగుడు పడడం లేదన్నారు. అందుకే కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ లోని డివిజన్ల ముసాయిదా, హద్దులలో మార్పులు చేర్పులు ఆయా పార్టీలకు అనుకూలంగా చేపట్టారని ఆయన ఆరోపించారు. బిజెపిని అడ్డుకోవడానికి ఆ మూడు పార్టీలు అనేక కుట్రలు,కుతంత్రాలకు పాల్పడుతున్నాయని ఆయన ఘాటుగా విమర్శించారు. కాంగ్రెస్ , బి ఆర్ఎస్ లకు బిజెపిని ఎదుర్కొనే దమ్ము లేక ఎంఐఎంతో జతకట్టి ,కరీంనగర్ మేయర్ పీఠాన్ని ఎంఐఎంకు కట్టబెట్టాలనే పెద్ద కుట్ర చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రధానంగా గత అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో 70 నుంచి 80 శాతం ఓట్లు బిజెపికి రావడం హిందూ సమాజమంతా ఏకతాటిపై నిలబడాన్ని ప్రత్యక్ష పార్టీలు తట్టుకోలేకపోతున్నాయనన్నారు. ప్రధానంగా కరీంనగర్ మున్సిపల్ ముసాయిదా మార్పుల చేర్పుల తో

ఎంఐఎం కొన్ని స్థానాలు టిఆర్ఎస్ కాంగ్రెస్ కొన్ని స్థానాలు గెలిచి ఎంఐఎం నాయకుడికి మేయర్ కూర్చుని అప్పగించాలనే పెద్ద కుట్ర కు తెర లేపాయన్నారు. మెజారిటీ ప్రజలున్న హిందువులంతా ఈ విషయంలో సీరియస్ గా ఆలోచించాలన్నారు. అధర్మంతో అక్రమాలతో చాట్ మటుగా జట్టు కట్టి కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ను ఎలాగైనా కైవసం చేసుకోవాలని ఆ మూడు పార్టీలు ప్రయత్నిస్తున్నాయన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కి నగరంలో పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేకనే ఆ మూడు పార్టీలు అనేక ప్రయత్నాలు చేస్తున్నాయనన్నారు. నగర హిందూ ప్రజలంతా ఒక్కసారి ఆలోచించాలని, కరీంనగర్ భవిష్యత్తుప్రగతి కచ్చితంగా ప్రజల నిర్ణయంతోనే ఆధారపడి ముడిపడి ఉంటుందని తెలిపారు.

ఆ మూడు పార్టీల కుట్రలను గమనించాలని, ధర్మ మార్గంలో నడిచే బిజెపి కి అండగా నిలవాలని కోరారు. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీకి ఎదురు దెబ్బ తగిలే అవకాశం ఉందని, రాష్ట్ర ప్రభుత్వం చేయించుకున్న సర్వేలో టిఆర్ఎస్కు, కాంగ్రెస్కు సీట్లు రావడం లేదని, బిజెపికే ఎక్కువ స్థానాలు వస్తాయని వాళ్లకు నివేదిక అందిందన్నారు. అందుకనే రాత్రికి రాత్రి ఎంఐఎం పెద్దలు కాంగ్రెస్ పెద్దలతో మాట్లాడి నిర్ణయం తీసుకున్నారనీ, ఎందుకు బి ఆర్ ఎస్ నాయకులు కూడా సంపూర్ణ సహకారాన్ని రాత్రికి రాత్రి అందించారనీ తెలిపారు. ఎంఐఎం కుట్రలకు,బీఆర్ఎస్ కుతంత్రాలకు.. కాంగ్రెస్ క్రూర నిర్ణయాలకు ప్రజలు తగిన బుద్ధి , గుణపాఠంచెప్పాలని పేర్కొన్నారు. కరీంనగర్ బల్దియా ఆ మూడు పార్టీల కబంధ హస్తాల్లో చిక్కకుండా రక్షించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు.



## బోయినపల్లి ఎస్ఐని కలిసిన ప్రెస్ క్లబ్ సభ్యులు

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి జూన్ 28 : బోయినపల్లి మండలం ఎస్సైగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన రాజ్ కుమార్ ను బోయినపల్లి మండల నూతన ప్రెస్ క్లబ్ సభ్యులు అధ్యక్షులు పట్నం ప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం కలిశారు ఈ సందర్భంగా ఎస్సై రాజ్ కుమార్ ను శాలువాతో సత్కరించి పూల బొకే ను అందజేశారు.



## ఆయిల్ ఫామ్ పంటల వల్ల అధిక లాభాలు

చేవెళ్ల... జూన్ 28(వాయిస్ టుడే)చేవెళ్ల మునిసిపాలిటీ పరిధిలోని దేవుని ఎర్రవల్లి గ్రామ సమీపంలో ఫామ్ ఆయిల్ మెగా ప్లాంటేషన్ తోటను ప్రారంభించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు మరియు చేవెళ్ల శాసనసభ కాలే యాదయ్య. ఎమ్మెల్యే మంత్రి కి శాలువా వేసి స్వాగతం పలకడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆయిల్ ఫామ్ మెగా ప్లాంటేషన్ ద్వారా నేడు రైతులకు అనేక రకాల లాభాలు చేకూరుతున్నాయని, రైతులు వైవిధ్యమైనటువంటి ఆయిల్ ఫామ్ పంటను ఎక్కువ సంఖ్యలో వేయాలని కోరారు. అనంతరం ఆయిల్ ఫామ్ మొక్కలను నాటి, రైతులకు యూరియాను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, మాజీప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు రైతులు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## కొత్త రేషన్ కార్డులు కళ్యాణ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే విజయరమణ రావు

సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా జూన్-28 వాయిస్ టుడే: సుల్తానాబాద్ పట్టణ కేంద్రం లోని ఎస్ వి ఆర్ గార్డెన్స్ లో సుల్తానాబాద్ మండలం పట్టణనికి సంబందించిన నూతన రేషన్ కార్డ్స్ ఆరు వందల ఐదు మంది లబ్ధిదారులకు ముప్పై మూడు మంది లబ్ధిదారులకు ముప్పై మూడు లక్షల మూడువేల ఎనిమిది వందల ఇరవై ఎనిమిది రూపాయల కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు నూట ఐదు మంది లబ్ధిదారులకు నలభై ఒక లక్ష ముప్పై ఏడు వేల రూపాయల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను స్థానిక నాయకులతో కలిసి పంపిణి చేసిన ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పది సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిన రేషన్ కార్డులను మన ప్రజా ప్రభుత్వం అధికారంలోని వచ్చాక కొత్త రేషన్ కార్డులు మంజూరుచేస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా పాలన అనే కార్యక్రమం తో పేద ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. కొత్త రేషన్ కార్డులకు త్వరలోనే సన్న బియ్యం పంపిణీ చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నేను శాసనసభ్యుడిగా ఎన్నికైన తర్వాత మన నియోజకవర్గంలో ఎలాంటి తరుగు లేకుండా ధాన్యం కొనుగోలు చేసి రైతన్నల మొహంలో చిరునవ్వు చూశామని తెలిపారు. మన పెద్దపల్లి నియోజకవర్గంలో వడ్ల బోనస్ గణనీయంగా జమ చేయడం మనకు గర్వకారణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బషీరుద్దీన్ , ఎంపీడీఓ దివ్యదర్శన్ రావు, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, సుల్తానాబాద్ మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, పట్టణ అధ్యక్షులు వేగోళం అబ్బయ్య గౌడ్, మండల అధ్యక్షులు చిలుక సతీష్, సింగల్ విండో చెర్మన్, శ్రీగిరి శ్రీనివాస్, సాయిరి మహేందర్, బిరుదు కృష్ణ, పన్నాల రాములు, అమిరిశెట్టి రాజలింగం, స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, సర్పంచ్ లు, ఎంపీటీసీలు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పలు గ్రామాల ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు..

## లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన మున్సిపల్ అధికారులు



సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా జూన్-28 వాయిస్ టుడే: సుల్తానాబాద్ పట్టణానికి చెందిన అర్నకొండ ప్రసాద్ ఇంటి నెంబర్ కోసం గత సంవత్సర కాలం నుండి సుల్తానాబాద్ మున్సిపల్ ఆఫీస్ చుట్టూ ప్రదక్షణ చేస్తున్నప్పటికీ అధికారులు పట్టించుకోకపోగా గత పది రోజుల నుండి మున్సిపల్ ఉద్యోగులైన ఆర్ ఐ వినోద్, ఔట్సోర్సింగ్ బిల్ కలెక్టర్ నాంపల్లి విజయ్ లను సంప్రదించగా పదివేల రూపాయలు లంచం డిమాండ్ చేయడంతో బాధితుడు ఏసిబి అధికారులకు ఫిర్యాదు చేయడంతో ముందుగా ఐదు వేల రూపాయలు ఇస్తుండగా అవినీతి నిరోధ శాఖ అధికారులు వారిని పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఏసీబీ డీఎస్పీ విజయ్ కుమార్ ఇద్దరిని అరెస్టు చేసి కోర్టు ముందు హాజరు పరుస్తామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో సిఐ తిరుపతి, కృష్ణ కుమార్, పున్నమ్ చంద్‌లు ఏసీబీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మహా న్యూస్ కార్యాలయంపై దాడిని ఖండించిన చందు జనార్దన్

అమరావతి, జూన్ 28 (వాయిస్ టుడే ప్రతినిధి) ప్రముఖ మీడియా ఛానల్ మహా న్యూస్ ప్రధాన కార్యాలయంపై జరిగిన దాడి ని ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్స్ అసోసియేషన్ వ్యవస్థాపకులు చందు జనార్దన్ ఖండించారు. హైదరాబాద్ లోని మహా టీవీ కార్యాలయంపై దాడి పట్ల విచారం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో దాడులకు తావు లేదని చందు జనార్దన్ అన్నారు. మిత్రుడు మహా టీవీ ఎండి అండ్ చైర్మన్ వంశీ కి మహా టీవీ టీమ్ కి జర్నలిస్ట్ లకు చందు జనార్దన్ సంఘీభావం ప్రకటించారు.

## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పేరుతో రోడ్లను పగలగొట్టడం సమంజసం కాదు

### సిపిఎం పార్టీ వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్



సూర్యాపేట టౌన్ : సూర్యాపేట మున్సిపాలిటీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పేరుతో సూర్యాపేట పట్టణంలోని వివిధ వార్డులలో ఉన్న సిసి రోడ్లను పగలగొట్టడం సమంజసం కాదని సిపిఎం పార్టీ వన్ టౌన్ కార్యదర్శి సాయికుమార్ అన్నారు. శనివారం సూర్యాపేట పట్టణం 7వ వార్డులో జరిగిన సిపిఎం పార్టీ శాఖ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాలకులకు ముందు చూపు లేకపోవడం తో ఇటీవల లక్షలాది రూపాయల ఖర్చుతో సూర్యాపేట పట్టణంలో వేసిన సీసీ రోడ్లను అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పేరుతో పగలగొట్టడం మూలంగా ప్రజాధనం దుర్వినియోగం అవుతుందన్నారు. సీసీ రోడ్లను పగలగొట్టి మట్టిని పోల్చకుండా అక్కడే వదిలివేయడం మూలంగా వాహనదారులు, వ్యాపారస్తులు పిల్లలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపాలిటీ వారు వేసే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైపులు చిన్నవి వేస్తున్నారని దాని ద్వారా ఆ రోడ్డు ప్రక్కన ఉన్న ఇండ్ల మురికి నీరు ఎలా సరిపోతుందని ప్రశ్నించారు. తక్షణమే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పేరుతో పగలగొట్టిన సిసి రోడ్లకు వెంటనే మరమ్మత్తులు చేపట్టి పట్టణ ప్రజలు ఇబ్బందుల పాలు కాకుండా చూడాలని అన్నారు. తక్షణమే సమస్య పరిష్కారం చేయకుంటే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి రాచూరి జానకిరాములు, నాయకులు మొగిలి వెంకన్న, మంగయ్య, వెంకటయ్య, సైదమ్మ, లక్ష్మి పాల్గొన్నారు.

## హుజూర్ నగర్ తహసీల్దార్ కార్యాలయంలో ఏసీబీ దాడులు

### పట్టుబడ్డ ధరణి ఆపరేటర్ విజేత రెడ్డి



హుజూర్ నగర్ జూన్ 28 (వాయిస్ టుడే ప్రతినిధి): సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో శనివారం ఏసీబీ అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు, రూ12 వేలు తీసుకుంటూ ధరణి కంప్యూటర్ ఆపరేటర్ విజేత రెడ్డి ఏసీబీకి రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డాడు. నల్గొండ రేంజి ఏసీబీ డిఎస్పి జగదీష్ చందర్ తెలిపిన వివరాల ప్రకారం హుజూర్ నగర్ మండలం కరక్కాయల గూడెం కు గ్రామానికి చెందిన రైతు వద్ద,పన్నెండు ఎకరాల భూమికి ప్రొసీడింగ్ ఆర్డర్ కాపీ ఇవ్వడానికి రూ.20,000 వేలు లంచం డిమాండ్ చేయగా రూ.12,000 వేలు ఇచ్చేందుకు అంగీకారం కుదరగా,బాధితుడు ఏసీబీని ఆశ్రయించడంతో శనివారం హుజూర్ నగర్ తహసీల్దార్ కార్యాలయంలో ధరణి ఆపరేటర్ విజేత రెడ్డిని రెడ్ హ్యాండెడ్ పట్టుకున్నారని తెలిపారు.

# మా ప్రభుత్వం చేసిన అభివృద్ధిని భూతద్దంలో పెట్టి చూపిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్ ఓ వెధవ సన్నాసి

**మాజీ ఎమ్మెల్యే సతీష్ బాబు**

**గతంలో జారీ అయిన అభివృద్ధి పనులను చూపిస్తూ కేవలం కాంగ్రెస్ ఒక పని చేయలేదు అని పేపర్లు మాత్రమే చూపిస్తున్నారని ఘాటు వ్యాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్యే**



వాయిస్ టుడే ప్రతినిధి జూన్ 29 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఈరోజు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే సతీష్ బాబు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మీ ఇంట్లో భోజనం చేస్తూ మీ ఇంటికి వచ్చేవాడని మాజీ ఎమ్మెల్యే సతీష్ బాబు హుస్నాబాద్ ప్రాంతానికి ఏం చేయలేదు అని పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యలు చేశారని సతీష్ బాబు ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మేము చేసిన అభివృద్ధిని భూతద్దంలో చూపిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం పేపర్లకే పరిమితమైందని తీవ్ర వ్యాఖ్యలు చేశారు అంతేకాకుండా మా ప్రభుత్వంలో 30 పడకల ప్రభుత్వాసుపత్రిని 50 పడకల ప్రభుత్వాసుపత్రిగా మార్చామని మరియు దానిని పెంచుతూ 100పడకల ఆసుపత్రిగా మాతా శిశు సంక్షేమ కేంద్రం ఏర్పాటు చేశామని మేము కట్టించిన హాస్పిటల్ కు కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం ఇనాగ్రేషన్ చేసిందని మరియు మరి నిన్న మంత్రి దామోదర రాజనర్సింహా మాట్లాడుతూ 50 మంది వైద్యులతో పీజీ సెంటర్ ను ఏర్పాటు చేస్తామని తెలియజేశారని అయితే గతంలో మన ఆసుపత్రిలో పీజీ వైద్యులు ట్రైనింగ్ కు వచ్చే వారని వీరి కొత్తగా చేసింది ఏమీ లేదని అంతేకాకుండా కొత్తగా ఏర్పాటు చేయబోయే ఆసుపత్రికి స్థల సేకరణ జరగలేదని మరి కొత్త ఆస్పత్రి ఎలా కడతారు దానికి స్థల సేకరణ ఏది పాత ఆస్పత్రి భవనాన్ని కూల్చి కడతారా తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు అంతేకాకుండా మా ప్రభుత్వ హయాంలో గౌరవెల్లి ప్రాజెక్టు పనులు మా ప్రభుత్వంలో సాఫీగా నడిచాయ ని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత తట్టెడు మట్టి కూడా పోయలేదని గౌరవెల్లి భూ నిర్వాసితులకు వారి ఇళ్లకు వెళ్లి 30 లక్షల రూపాయల ప్యాకేజీ ఇస్తామని ఇప్పటి మంత్రి పొన్నం ప్రభాకర్ మాట ఇచ్చాడని కానీ ఇప్పుడు 17 లక్షల రూపాయలు మాత్రమే ఇస్తామని చెప్తున్నారు అని ఈ సందర్భంగా తెలియజేశారు అంతేకాకుండా హుస్నాబాద్ ప్రాంత చిరకాల కోరిక అయినా మెడికల్ కాలేజ్ ఎన్నికల సమయంలో ఇస్తామని వారి నాయకురాలు ప్రియాంక గాంధీ హామీ ఇచ్చిందని మరి ఇప్పుడు ఎందుకు ఆ మాట తప్పుతున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు ప్రతి మండలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశానని కానీ నేను ఏమి చేయలేదని మంత్రి పొన్నం ప్రభాకర్ ఎద్దేవా చేస్తున్నాడని నేను ఏమి అభివృద్ధి చేస్తాను వారు ఏమి అభివృద్ధి చేశారు అంబేద్కర్ చౌరస్తాలో చెప్పాలని ఈ సందర్భంగా తెలియజేశారు ఆనాడు హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు పనులను మా ప్రభుత్వ హయాంలో సాంక్షన్ చేస్తామని ఇప్పుడు పనులు కూడా నత్తనడకన సాగుతున్నాయని కూడళ్లనిర్మాణం మా హయాంలో ప్రపోజల్ ఇచ్చామని ఎల్కతుర్తి బస్టాండ్ సుందరీకరణ మేం చేశామని దాదాపు నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు మా నాయకుని సహకారంతో చేశామని మా ప్రభుత్వంలో పురపాలక సంఘం నిర్మాణం జరిగిందని కానీ వారు దానిని ప్రారంభించి మేము చేసినట్టుగా చెప్పుకుంటున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు అంతేకాకుండా ఏసిపి ఆఫీస్ మా హయాంలోనే కట్టడం జరిగిందని కేవలం వారు ప్రారంభోత్సవాలకి పరిమితమయ్యారని తెలియజేశారు ఆనాడు మా ప్రభుత్వం ప్రభుత్వ ఆఫీసులో అన్ని ఒక దగ్గర ఉండేలా ఇంటిగ్రేటెడ్ ఆఫీసును ఏర్పాటు చేశామని అంతేకాకుండా ఎమ్మెల్యేలు ఉండడానికి క్యాంప్ ఆఫీస్ కట్టామని అందులో ఇప్పుడు మీరు నివాసం ఉంటున్నారని తెలిపారు ఇక మీరు విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోమని అన్ని రకాలుగా తెలుసుకుంటామని మీరు చేసిన అభివృద్ధిని పేపర్లలో కాకుండా పనుల రూపంలో చూపించాలని అంతేకానీ నాపై విమర్శలు చేస్తే ఇకపై ఊరుకునేది లేదని ఈ సందర్భంగా తెలియజేశారు మరియు గొప్పగా ఇంజనీరింగ్ కళాశాల తెచ్చామని చెప్పుకుంటున్నారు కానీ మేము కట్టించిన పాలిటెక్నిక్ కళాశాలలో క్లాసులు నిర్వహిస్తున్నారు అంటే తెచ్చింది మేం కాదా అని మాజీ ఎమ్మెల్యే సతీష్ బాబు ఈ సందర్భంగా తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ మారపల్లి సుధీర్ కుమార్ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ రాజిరెడ్డి మండల అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి ఆకుల వెంకన్న అన్వర్ పాషా మాజీ జెడ్పిటిసి ముఖ్యమంత్రి మాజీ ఎంపీపీ లక్ష్మి మాజీ పురపాలక సంఘం చైర్మన్ సుద్దాల చంద్రయ్య నియోజకవర్గ అధికార ప్రతినిధి ఐలేని మల్లికార్జున్ రెడ్డి మాజీ కౌన్సిలర్లు మరియు మాజీ ప్రజా ప్రతినిధులు టిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని పీవీ సేవలు మరువలేనివి



వాయిస్ టుడే ప్రతినిధి, ఎల్లారెడ్డిపేట/ రాజన్న సిరిసిల్ల జిల్లా: ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పీవీ నరసింహారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన చేసిన సేవలను శనివారం కొనియాడారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య మాట్లాడుతూ మాజీ ప్రధాని పీవీ నరసింహారావు ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో ఆయన తెచ్చిన సంస్కరణలు భారతదేశాన్ని కాపాడడం జరిగిందన్నారు ప్రపంచ దేశాలన్నీ హార్థిక మాంద్యం ఎదుర్కొన్న భారతదేశం మాత్రం చెక్కుచెదరకుండా ఉందన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వంగర గ్రామంలో జన్మించిన మాజీ ప్రధాని పీవీ నరసింహారావు కేంద్రంలో సరిపడా బలం లేకున్నా తన చాకచక్యంతో ఐదు సంవత్సరాలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నడిపిన ఘనత ఆయనకే దక్కిందన్నారు కేంద్ర ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా రాష్ట్రంలో మంత్రిగా ముఖ్యమంత్రిగా ఎన్నో పదవులు అలంకరించి ఆ పదవులకే వన్నెతెచ్చిన వ్యక్తి పీవీ నరసింహారావు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాటి రామ్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్, జిల్లా కార్యదర్శి గిరిధర్ రెడ్డి, డైరెక్టర్లు సూడిద రాజేందర్, చెట్టుపెల్లి బాలయ్య, మండే శ్రీనివాస్, గొల్లపల్లి లక్ష్మారెడ్డి, నాయకులు చెన్ని బాబు, నేవూరి వెంకట్ రెడ్డి, రవీందర్ రెడ్డి, నారాయణ, తిరుపతి గౌడ్, బండారి బాల్ రెడ్డి, ఎండి హిమాం, రఫీక్ ఇలియాస్, తదితరులు పాల్గొన్నారు.

# మతోన్మాద కార్పోరేట్ విధానాలకు వ్యతిరేకంగా పోరాటం

**ప్రజా సమస్యలపై పోరాటాల ద్వారా ప్రజలను ఐక్యం చేయాలి**

**సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్**



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జూన్ 28: మతోన్మాద కార్పొరేట్ రాజకీయ విధానాలకు వ్యతిరేకంగా భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజె రమేష్ పిలుపునిచ్చారు. స్థానిక మంచి కంటి భవన్లో కొత్తగూడెం పట్టణ స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు రెండు రోజులపాటు జరుగుతున్న సందర్భంగా మొదటి రోజు క్లాసులు ప్రారంభిస్తూ ఏజే రమేష్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పోరాటాల ద్వారా ప్రజలను ఐక్యం చేయాలని మతం పేరుతో జరిగే విభజన రాజకీయాలకు వ్యతిరేకంగా ప్రజలను పోరాటాల్లోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. బిజెపి ప్రభుత్వం ప్రజల దైనందిన సమస్యలు వెలుగులోకి రాకుండా ప్రజలు వాటిపై ప్రశ్నించకుండా మతం పేరుతో ప్రజలను విభజించు పాలించు అని బ్రిటిష్ విధానాన్ని అమలు చేస్తుందని విమర్శించారు. దేశ సంపదను కారు చౌకగా కార్పొరేట్లకు కట్టబెడుతూ పేద మధ్యతరగతి ప్రజలపై భారాలు మోపుతున్నారని విమర్శించారు. ప్రస్తుత రాజకీయాలు వ్యాపారం అయిపోయిన సందర్భంలో కుల మత రాజకీయాలు ముందుకు వస్తున్న నేపథ్యంలో స్వచ్ఛమైన రాజకీయాలు పట్ల ప్రజలకు విశ్వాసం కల్పించాలని రాజకీయాలలో విలువలు బతికే ఉన్నాయని నమ్మకం ప్రజలకు కల్పించాలని రాజకీయాలలో విలువలకు నిలువటద్దంగా కమ్యూనిస్టు పార్టీలు ఉన్నాయి అనే విశ్వాసానికి రేకెత్తించాలని తెలియజేశారు. మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడటం అంటే ప్రజలు మతం వైపు వెళు తున్న పరిస్థితులపై వారి సమస్యలపై పోరాటం ద్వారా మత ఉన్మాద విధానాలను ఎండగట్టొచ్చని చెప్పారు. వర్గ పోరాటాలకు ఆటంకంగా ఉన్న మతోన్మాద రాజకీయాలకు వ్యతిరేకంగా శ్రామిక వర్గాన్ని ఐక్యం చేయాల్సిన బాధ్యత వారిలో మతోన్మాదానికి వ్యతిరేకంగా సైద్ధాంతిక అవగాహనను పెంపొందించాల్సిన బాధ్యత కమ్యూనిస్టులపై ఉందని గుర్తు చేశారు. మత రాజకీయాలపై ప్రజలను విభజించాలని చూస్తున్న వారికి ప్రజా సమస్యలను తీసుకొని పోరాటాల ద్వారా సమాధానం చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ క్లాసులకు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్ ప్రిన్సిపల్ గా వ్యవహరించారు.

మొదటిరోజు మతం మతోన్మాదం సిపిఎం విశిష్టత క్లాసులను టౌన్ కార్యదర్శి లిక్కి బాలరాజు రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ బోధించారు. ఈ కార్యక్రమంలో టౌన్ కార్యదర్శి వర్గ సభ్యులు సందకూరి లక్ష్మి నందిపాటి రమేష్ నాయకులు జునుమాల నగేష్ ఆవుల శ్రీరాములు ఆలేటి శ్రీను అన్నవరపు ఇందిరా పప్పుల ప్రమోద్ వాణి గడల నరసింహారావు పద్మ రజిత బాలకృష్ణ రాములు రఘు రమ నాగదుర్గ సంధ్య తదితరులు పాల్గొన్నారు.



## భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా ఘన నివాళులు

సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా జూన్–28 వాయిస్ టుడే: భారతరత్న మాజీ ప్రధాని నూట నాలుగవ జయంతిని పురస్కరించుకొని,సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని నెహ్రూ విగ్రహం వద్ద మాజీ ప్రధాని, తెలంగాణ ముద్దుబిడ్డ పీవీ నరసింహారావు చిత్రపటానికి పూలమాల వేసి ఆయన సేవలను స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రపంచ కరుణ నేపథ్యంలో ఆర్థిక సంస్కరణల పితామహుడు బహుభాషా కోవిదుడు, దేశానికి సరికొత్త మార్గాన్ని నిర్దేశించిన దర్శానికుడు పీవీ నరసింహారావు అని అన్నారు. చిన్న స్థాయి నుండి దేశ ప్రధానిగా ఎదిగిన నాయకుడు పీవీ, అని నేటి యువతకు ఆయన జీవితం ఒక గొప్ప ప్రేరణగా నిలుస్తుందన్నారు. ఆర్థిక రంగ సంస్కరణలు దేశ దిశను మార్చేశాయని పేర్కొన్నారు.



## మొహరం( పీర్ల ) పండుగలో పాల్గొన్న గౌడ సొసైటీ అధ్యక్షులు

హుజూర్ నగర్ జూన్ 28 (వాయిస్ టుడే ప్రతినిధి): హుజూర్ నగర్ పట్టణంలో గల పీర్ల చావిడులో మొహరం పీర్ల పండగ సందర్భంగా గౌడ కుల పిర్లు చందమామ పీర్లలను మొదటగా సాయంత్రం 5 గంటలకు ఊరేగింపు కార్యక్రమం హుజూర్ నగర్ గౌడ సొసైటీ అధ్యక్షు లు వల్లపుదాసు కృష్ణ గౌడ్ ముఖ్య అతిథి గా పాల్గొని 3 వ శరగతిలో గౌడ కుల చందమామ పిర్లు ను కదిలించడం జరిగింది. ముజవర్ షేక్ సైదా కృష్ణ గౌడ్ ని గౌడ కుల పెద్దలను పూల మాలతో సన్మానిచ్చారు అనంతరం పిరళ్లకు కొబ్బరికాయ బెల్లం సమర్పించారు ఈ సందర్భంగా కృష్ణ గౌడ్ మాట్లాడుతూ మొహరం( పీర్ల )పండగ కులాలకు మతాలకు అతీతంగా జరుపుకునే పండుగ అని అన్నారు అలాగే పంటలు బాగా పండి అందరూ ఆరోగ్యం గా బాగుండాలని అన్నారు ఈ కార్యక్రమం లో పెద్ద గౌడ్ బెల్లంకొండ చిరంజీవి గౌడ్ పాలకూరి బాబు బెల్లంకొండ పెద్ద వెంకటేశ్వర్లు కారింగుల పాండు బత్తిని ప్రసాద్ కుక్కక పు శ్రీకాంత్ గండు అర్జున్ కుక్కడపు లింగయ్య రామకృష్ణ బత్తిని మల్లయ్య దొంతగాని సోమయ్య బాలబోయిన సత్యనారాయణ వెంకటష్ వల్లపుదాసు వెంకటేశ్వర్లు యశ్వంత్ పర్శురాములు నరసయ్య కావున ఈ కార్యక్రమం నకు హుజుర్నగర్ గౌడ కుల బంధువులు గౌడ కుల పెద్దలు గౌడ యువజన సంఘము గౌడ ఉద్యగులు గౌడ ప్రజా ప్రతినిధులు గౌడ అడ్వైకెట్స్ గౌడ విలేయకరమిత్రులు గౌడ డాక్టర్స్ గౌడ సొసైటీ కమిటీ గౌడ సోదరులు అందరు పాలుగాని విజయవంతం చేయగలరని కోర్తున్నాము.



## మానవత్వం చాటుకున్న చైర్మన్ జంగా

**అంబులెన్స్ వచ్చే వరకు క్షతగాత్రలకు సపర్య**

కాజీపేట, వాయిస్ టుడే: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వారికి స్వయంగా సపర్యలు చేసి తన మానవత్వం చాటుకున్నారు రాష్ట్ర ఆయిల్ సీడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి. వివిధ కార్యక్రమాలకు హాజరవడానికి వెళ్తున్న జంగా రాఘవ రెడ్డి మార్గ మధ్యలో మడికొండ వద్ద రోడ్డు ప్రమాదం జరిగి పడి ఉన్న క్షతగాత్రలను చూసి వెంటనే తన వాహనం ఆపి వారి వద్దకు వెళ్లి వారిని పరామర్శించి 108 అంబులెన్స్ కు ఫోన్ చేసి అంబులెన్స్ వచ్చేవరకు అక్కడే ఉండి వారిని హాస్పిటల్ కు పంపించి మానవత్వం చాటుకోన్నారు.



## వెంకట్ రెడ్డి బాపు సేవలు మరువలేము

వాయిస్ టుడే ప్రతినిధి, ఎల్లారెడ్డిపేట/ రాజన్న సిరిసిల్ల జిల్లా: దివంగత మాజీ సమితి ప్రెసిడెంట్ నేవూరి వెంకట్ రెడ్డి బాపు సేవలు మరువలేమని మాజీ సర్పంచ్ నేవూరి వెంకట్ రెడ్డి అన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ఎడ్ల అంగడి బజారులో బాపు 11వ వర్ధంతి సందర్భంగా శనివారం అల్లం లక్ష్మణ్, రావుల మల్లారెడ్డి, కటకం రామచంద్రం, ద్యాగం రాములు ఆధ్వర్యంలో చిత్రపటం ఏర్పాటు చేసి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్లారెడ్డిపేట మండల కేంద్రం ఏర్పాటు కావడానికి బాపు ప్రధాన పాత్ర పోషించాడని పూర్తి చేశాడు. నిరంతరం గ్రామం కొరకు పాటుపడ్డాడని చెప్పారు. ఈ కార్యక్రమంలో మేగీ నరసయ్య, వంగ గిరిధర్ రెడ్డి, నేవూరి వెంకట నరసింహారెడ్డి,బండారి బాల్ రెడ్డి, ఒగ్గు బాలరాజు యాదవ్,మీసం రాజం, గుండాడి వెంకట్ రెడ్డి, బాద చిన్న రమేష్, బందారపు బాల్ రెడ్డి, చెటుకూరి కృష్ణమూర్తి గౌడ్, జవాజి లింగం, పందిర్ల శ్రీనివాస్ గౌడ్, పందిర్ల లింగం గౌడ్, చెన్ని బాబు, గాజుల దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.



## అర్హులైన వారికే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి

### మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఆందోళన

భీమదేవరపల్లి, జూన్ 28,( వాయిస్ టుడే ప్రతినిధి) అర్హులైన వారికే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ మండల పరిషత్ కార్యాలయం ఎదుట బీజేపీ నాయకులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు శ్రీ రామోజు శ్రీనివాస్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన వారికీ కాకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి సన్నిహితులకే కేటాయిస్తున్నారని ఆరోపించారు. అధికారులను వదిలి ఇందిరమ్మ కమిటీలకు ఎలా అప్పగిస్తారని ఎంపీడీఓ పలుసార్లు మందలించిన గ్రామాలల్లో కాంగ్రెస్ నాయకులు పేర్లు ఇస్తే నేను కలెక్టర్ శాంక్షన్ చేస్తాం అని గత నెల రోజులుగా బీజేపీ నాయకులు అడిగిన వ్యాంగంగా మాట్లాడుతూ స్పందించడం జరిగింది. దానితో బీజేపీ నాయకులు ఎంపీడీఓ వెంటనే సస్పెండ్ చెయ్యాలి అని డిమాండ్ చేస్తూ నినాదాలు చెయ్యడం జరిగింది. ఎంపీడీఓ ను ప్రశ్నించారు. ప్రభుత్వం వెంటనే ఇందిరమ్మ కమిటీలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎంపీడీవో వీరేశం కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ పైడిపల్లి పృథ్వీరాజ్, నాయకులు గుండెల్ని సదానందం, దొంగల వేణు, అంబీరు కవిత, బొజ్జపురి పృథ్వీరాజ్, రఘు నాయకుల ప్రదీప్ రెడ్డి,దొంగల రాణా ప్రతాప్, సాయి వంశీ, మహేష్, లక్కిరెడ్డి మల్లారెడ్డి, ములుగు సంపత్,బండారి కరుణాకర్, సింగం రాజేందర్, బైక్ ని అఖిల్, గద్ద రాజేందర్, రచ్చ జ్ఞానేశ్వర్, చింటూ, తదితరులు పాల్గొన్నారు.

## 4.30 గంటల్లో.. 14 కాన్పులు



ఖమ్మం వైద్యవిభాగం: ఖమ్మం సర్వజనాసుపత్రిలోని 150 పడకల మాతాశిశు ఆరోగ్య కేంద్రం ప్రసూతి విభాగం వైద్యబృందం అరుదైన ఘనత సాధించింది. 4.30గంటల వ్యవధిలో 14 ప్రసవాలు విజయవంతంగా నిర్వహించింది. శనివారం ఉదయం 8.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంటలోపు ఈ కాన్పులను పూర్తిచేసింది. అందులో ఎనిమిది సాధారణ ప్రసవాలు, ఆరు సిజేరియన్ కేసులు ఉన్నాయి. గతంలో తొలికాన్పు సిజేరియన్ అయిన మహిళకు రెండోసారి సాధారణ కాన్పు చేశారు. సిజేరియన్ కేసుల్లో ఒక క్రిటికల్ కాన్పు ఉంది. ప్రసూతి విభాగం హెచ్ఓడీ డాక్టర్ యామిని పర్యవేక్షణలో వైద్యనిపుణులు దివ్యశ్రీ, రిషికా, అక్షర ఈ కాన్పులు చేశారు. హెడ్ నర్సు వరలక్ష్మి, మిడ్ వైఫరీలు మాధురి, ఉమ, సునీత, ఎఫ్ఎన్ఓలు(ఫీమేల్ నర్సింగ్ ఆర్డర్లీ) శ్రీనిజ, విజయ, సహాయకురాలు సీత వైద్య సేవలందించారు. గతంలో ఇదే విభాగంలో 24 గంటల్లో 34 కాన్పులు చేశారు.

## ఛత్తీస్‌గఢ్‌లో 13 మంది మావోయిస్టుల లొంగుబాటు

చర్ల: ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో 8 మంది మహిళా సభ్యులతో సహా 13 మంది మావోయిస్టులు శనివారం డీఐజీ బీఎస్ నేగి, ఎస్పీ డాక్టర్ జితేంద్ర కుమార్ యాదవ్ ఎదుట లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో మావోయిస్టు పార్టీ పశ్చిమ బస్తర్ డివిజన్ పరిధిలోని కంపెనీ నంబరు–2 సభ్యుడు, దమ్తరి–గరియాబంద్–నువాడా డివిజన్ పరిధిలోని ఎల్‌వోఎస్ (లోకల్ ఆర్గనైజేషన్ స్క్వాడ్), ఏవోబీ పీఎల్‌జీఏ (పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ), మిలీషియా ప్లాటూన్ సభ్యులు ఉన్నారు. లొంగిపోయిన వారిపై రూ.23లక్షల రివార్డు ఉంది. తక్షణ ప్రోత్సాకంగా ఒక్కొక్కరికీ రూ.50వేల చెక్కులను అందించారు. ప్రభుత్వ పునరావాస విధానంతో పాటు గ్రామాల అభివృద్ధిని చూసి మావోయిస్టులు లొంగిపోతున్నారని డీఐజీ వెల్లడించారు. ఈ ఏడాది జిల్లాలో 270 మంది మావోయిస్టులను అరెస్టు చేయగా.. ఇప్పటి వరకు 241 మంది లొంగిపోయారని తెలిపారు. వివిధ ఎన్‌కౌంటర్లలో 126మంది మావోయిస్టులు మృతి చెందారని పేర్కొన్నారు.

# సింగరేణి జల, సోలార్, పవన విద్యుత్ ప్రాజెక్టుల్లో వేగం పెంచాలి

**నిర్ణీత కాల వ్యవధిలో పనులు పూర్తి చేయాలి**

**ఇంధన శాఖ అన్ని విభాగాల ప్రాజెక్టుల పర్యవేక్షణకు డ్యాష్ బోర్డు**

**సింగరేణి పై సమీక్షలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు**



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జూన్ 28: సింగరేణి సంస్థ చేపట్టనున్న 800 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్లు, 500 మెగావాట్ల పవన విద్యుత్తు ప్లాంట్, 500 మెగావాట్ల పంప్డ్ స్టోరేజీ పవర్ ప్లాంట్ ఏర్పాట్ల సన్నాహాలను మరింత వేగవంతం చేయాలని, కాల పరిమితిని విధించుకొని సత్వరమే ప్రాజెక్టులను చేపట్టాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశించారు. శనివారం మహాత్మా జ్యోతి రావ్ పూలే ప్రజా భవన్ లో సింగరేణి కాలరీస్ తన వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా చేపట్టనున్న సోలార్ ప్లాంట్లు, పంప్డ్ స్టోరేజీ ప్లాంట్, ఇతర పునరుత్పాదక విద్యుత్తు ప్లాంట్లపై ఆయన ప్రత్యేక సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థ లోయర్ మానేరు డ్యాం రిజర్వాయర్ పై నిర్మించనున్న 300 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్, మల్లన్న సాగర్ పై నిర్మించతలపెట్టిన 500 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్ లకు ఇరిగేషన్ శాఖ ద్వారా రావాల్సిన అనుమతులకు లేఖలు రాయాలని ఆదేశాలు ఇచ్చారు. అనుమతుల కోసం నిత్యం సంబంధిత విభాగాలతో సంప్రదింపులు జరపాలని సూచించారు. అలాగే ఈ ప్రాజెక్టును పూర్తి లాభదాయకంగా చేపట్టేలా ఆదేశాలు ఇచ్చారు.

అలాగే సింగరేణి సంస్థ రాష్ట్రంలోని ఐదు జిల్లాలలో ఏర్పాటుచేయ తలపెట్టిన 500 మెగావాట్ల పవన విద్యుత్తు ప్లాంట్లకు సంబంధించిన డిపిఆర్ లను వచ్చే నెలాఖరుకల్లా పూర్తి చేయాలన్నారు. ఈ వినూత్న ప్రాజెక్టును మరింత ఆమోదయోగ్యంగా మార్చేందుకు వీలుగా అధునాతన సాంకేతికతను వినియోగించుకోవాలన్నారు.

రామగుండం–1 ఏరియాలో మేడిపల్లి ఓపెన్ కాస్ట్ నీటి సంపు ఆధారంగా నిర్మించ తలపెట్టిన 500 మెగావాట్ల పంపుడ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్ నిర్మాణం పనులు తక్షణమే చేపట్టాలని ఆదేశించారు.

అలాగే రాజస్థాన్ రాష్ట్ర విద్యుత్ ఉత్పాదన్ నిగం లిమిటెడ్ తో కుదుర్చుకున్న ఒప్పందం మేరకు 1500 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ ను ఆ రాష్ట్రంలోని సోలార్ వ్యాలీలో త్వరితగతిన ఏర్పాటు చేయాలన్నారు. ఈ ఒప్పందంలో భాగంగా ఏర్పాటు చేసే 800 మెగావాట్ల థర్మల్ ప్రాజెక్టు ఏర్పాటుపైనా కూలంకశంగా చర్చించారు. రాజస్థాన్ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లేందుకు వీలుగా ఈ అంశాన్ని వీలైనంత త్వరగా క్యాబినెట్లో ప్రవేశపెట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ప్లాంట్ లతోపాటు సింగరేణి ఏర్పాటు చేయనున్న గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్, బ్యాటరీ స్టోరేజీ సిస్టం వంటి ఇతర పనులపై కూడా ఆయన నిశితంగా సమీక్షించారు. ఇంధన శాఖకు సంబంధించిన అన్ని విభాగాల పనితీరును, చేపడుతున్న ప్రాజెక్టుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించేందుకు వీలుగా డాష్ బోర్డును రూపొందించాలని ఆదేశించారు. పథకాల అమలులో వేగం పెంచాలని ఆయన ఆదేశించారు. సింగరేణి సంస్థ సీఎండీ ఎన్ . బలరామ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సింగరేణి సంస్థ చేపట్టనున్న సోలార్, ఫ్లోటింగ్ సోలార్, పునరుత్పాదక ప్రాజెక్టులకు సంబంధించి వివరించారు.

సింగరేణి సంస్థ ఈ ప్రాజెక్టుల ద్వారా సుమారు 7 వేల మెగావాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేయాలనుకుంటుందని, దీనికి రాష్ట్ర ప్రభుత్వం నుండి రాష్ట్ర ప్రభుత్వ శాఖల నుండి పలు రకాల అనుమతులు ఇప్పించవలసిందిగా కోరారు. ఈ వ్యాపార విస్తరణ చర్యల వల్ల సంస్థ సుస్థిర భవిష్యత్ సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, తెలంగాణ రెడ్కో వైస్ ఛైర్మన్, ఎండీ ఆనీలా, సింగరేణి ఈడీ(కోల్ మూమెంట్) ఎస్.డి.ఎం సుభాని, ఈడీ (ఎస్టీపీపీ) చిరంజీవులు, జీఎంలు జానకీ రామ్, శ్రీనివాసులు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# యూటీ పునర్నిర్మాణ పనుల్లో పురోగతి



కూసుమంచి: కూసుమంచి మండలంలోని పాలేరు జలాశయానికి దిగువన సాగర్ ఎడమ కాల్వపై చేపట్టిన యూటీ(అండర్ టన్నెల్) పునర్నిర్మాణ పనుల్లో పురోగతి కనిపిస్తోంది. ఈ భారీ నిర్మాణంలో మూడు విభాగాలుగా స్లాబు వేయాల్సి ఉంది. శనివారం ఒక విభాగం స్లాబు పనులు చేపట్టారు. గతేడాది సెప్టెంబరు 1న పాలేరు జలాశయానికి వరద పోటెత్తటంతో దిగువన సాగర్ ఎడమ కాల్వకు 140.568 కిలోమీటరు వద్ద గండి పండిది. వరద ఒకేసారి గండి ప్రాంతానికి రావటంతో ప్రవాహ ఉద్ధృతికి అండర్ టన్నెల్ ధ్వంసమైంది. కట్టడాన్ని పూర్తిగా తొలగించి, ఇరువైపులా కట్టలు బలోపేతం చేసి నీటిని వదిలారు.

**రూ.4.60 కోట్లు మంజూరు**

యూటీ పునర్నిర్మాణానికి ప్రభుత్వం రూ.4.60 కోట్లు మంజూరు చేసింది. గతంలో రెండు ఖానాలుగా ఉన్న యూటీని ఇప్పుడు మూడు ఖానాలతో 2,300 క్యూసెక్కుల నీరు ప్రవహించే ఆకృతితో నిర్మిస్తున్నారు. యూటీ 77 మీటర్ల పొడవు, 11.6 మీటర్ల వెడల్పు ఉండనుంది. మూడు విభాగాలుగా విభజించి స్లాబు పనులు చేపడుతున్నారు. నీరు ప్రవహించే ప్రాంతాన్ని ఒక విభాగంగా, ఇరువైపులా కాల్వ కట్టల అడుగున మరో రెండు విభాగాలుగా స్లాబును నిర్మించనున్నారు. శనివారం నీరు ప్రవహించే విభాగం స్లాబు పనులు చేపట్టారు. అనంతరం 26, 21 మీటర్లతో మరో రెండు స్లాబులు వేయాల్సి ఉంది. కాల్వ కట్టకు ఒకవైపున 610 మీటర్ల పొడవున సైడ్‌వాల్, యూటీ ప్రాంతంలో కట్టడం బలోపేతానికి రక్షణ గోడలు నిర్మించాలి. ఈ పనులను 20 రోజుల్లో పూర్తి చేసి నీటి విడుదలకు ఆటంకం కలగకుండా చర్యలు తీసుకుంటామని ఎస్ఈ మంగళంపుడి వెంకటేశ్వర్లు తెలిపారు.

# పేదల కలల సౌధంకు కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం

**ఇందిరమ్మ రాజ్యం అంటే ఎమర్జెన్సీ అన్న నేతలకు నేటి ప్రజా పాలన చెంప పెట్టు**

**వచ్చే ఎన్నికల నాటికి నియోజకవర్గం అన్నివిధాలుగా అభివృద్ధి**

**కాజీపేట సెంటర్ లైటింగ్‌తో నూతన శోభ సంతరించుకుంది**

**ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**



కాజీపేట, వాయిస్ టుడే: 12 ఏళ్ళ తరువాత పేదల కలల సౌధం కేవలం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని, నాడు కాంగ్రెస్ ని విమర్శించిన నేతలే నేటి ప్రజా ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు చెంప పెట్టు అని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శనివారం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కాజీపేట 63 వ డివిజన్ లో స్థానిక కార్పొరేటర్ విజయ శ్రీ రజాలీ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులని ప్రారంభించారు. కాజీపేట 62,63 వ డివిజన్ పరిధిలోని కాజీపేట నుంచి సోమిడి వరకు నూతనంగా ఏర్పాటు చేసిన సెంటర్ లైటింగ్ సిస్టమ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ ఇదే నిజమైన అభివృద్ధి ప్రజల పాలన అని గత 12 ఏళ్లుగా నియోజవర్గంలో ఒక్క ఇల్లు ఇచ్చిన దాఖలాలు లేవని మండిపడ్డారు. ఇందిరమ్మ ఇళ్ల ప్రక్రియలో లబ్ధిదారుల మొఖలలో సంతోషం చూస్తుంటే నిజమైన రాజకీయ తృప్తి కలుగుతుంది అని అన్నారు. ఈ ఆనందంలో నాకు కనిపించిన చాలా సంతోషం కలిగిస్తుంది. నియోజవర్గంలో అర్హులైన ఇందిరమ్మ లబ్ధిదారుల ప్రతి ఇంటికి వెళ్తుంటే ఎంతో ఆనందంగా ఉందని చెప్పారు. నియోజకవర్గంలో 3500 ఇళ్లు మంజూరు చేశామని ఇంకా అర్హులు ఉంటే మరిన్ని మంజూరు చేస్తానని తెలిపారు. ఇండ్ల విషయంలో అనర్హులను ప్రోత్సహించిన సహించేది లేదన్నారు. ఇంకా అర్హులైన వారు ఉంటే స్థానికంగా ఇందిరమ్మ కమిటీ సభ్యులను, కార్పొరేటర్ ల దృష్టికి తీసుకురావాలని సూచించారు. నేరుగా నా కార్యాలయం వచ్చి సంప్రదించిన అర్హులకు వెంటనే మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని తెలిపారు.

ఇందిరమ్మ రాజ్యం అంటే ఎమర్జెన్సీ పాలన అంటూ ఎద్దేవా చేసిన నేతలకు ఈ పాలన చెంప పెట్టు లాంటిదని ఎమ్మెల్యే విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జరిగిన బ్యాంకు ల జాతీయత, ఉపాధి హామీ పథకం, రుణమాఫీ లాంటి పథకాలను అమలు మరిచూతున్నారని మండిపడ్డారు. అప్పుడైనా ఇప్పుడైనా ఇందిరమ్మ ఇళ్లు లేని గ్రామాలు లేవని గుర్తుచేశారు. పచ్చకమెర్ల వాళ్ళకి లోకమంతా పచ్చగా కనిపిస్తోందని ఎద్దేవా చేశారు. ఇళ్ల విషయంలో ప్రజలను తప్పుదోవ పట్టించేలా వ్యవహరిస్తున్న ప్రతిపక్ష నేతలకు ప్రజలు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. శనివారం కూడా నియోజకవర్గ అభివృద్ధి, పథకాల అమలుపై సమీక్ష సమావేశం నిర్వహించి మా ప్రభుత్వ హయాంలో నిజమైన అర్హులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఇంటి స్థలం పూర్తి స్థాయిలో లేని వారికి కూడా సడలింపు ఇచ్చేలా అధికారులకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. ఇల్లు మంజూరు జరిగిన లబ్ధిదారులు సకాలంలో నిర్మాణాలను పూర్తి చేయాలని కోరారు. అనంతరం కాజీపేట నుంచి సోమిడి వరకు నూతనంగా ఏర్పాటు చేసిన సెంటర్ లైటింగ్ వ్యవస్థను ప్రారంభించారు. చీకటిలో ఉన్న ప్రాంతం వెలుగుల కాంతులతో కనువిందు చేస్తుందని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు సయ్యద్ విజయశ్రీ రజాలీ, జక్కుల రవీందర్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు గుంటి కుమారస్వామి, సంచు అశోక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అంకుస్, నాయిని లక్ష్మా రెడ్డి, బంక సంపత్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు పాలడుగుల ఆంజనేయులు, సంతోష్ మరియు స్థానిక నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.